# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 7 ఫిబ్రవరి 2025 | ■ 12 పేజీలు


ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే..

## విద్యార్థులకు సకల సౌకర్యాలు

- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్
- జామ్ వసతిగృహంలో బస
- విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం

12





● వివరాలు 12లో

- మిల్లింగ్ చేయబోమంటే కుదరదని స్పష్టం చేసిన సర్కారు
- ధాన్యం మిల్లింగ్ చేయాల్సిందే
- ససేమిరా అంటున్న మిల్లర్లకు సర్కార్ స్పష్టీకరణ
- లేదంటే మిల్లును సీజ్ చేసే అధికారం
- ఆర్ఆర్ యాక్టు కింద కేసులు నమోదు
- మంచిర్యాల జిల్లాలో 20మంది మిల్లర్లపై కేసులు

రైస్ మిల్లర్లపై సర్కారు ఉక్కుపాదం మోపుతోంది. పైసా పెట్టుబడి లేకుండా ఏటా కోట్ల రూపాయలు సంపాదిస్తూ కూడా, సీఎంఆర్ (కస్టమ్‌మిల్లింగ్) చేసేందుకు వెనుకాడుతున్నారంటూ.. మిల్లులపై కఠిన చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది. ప్రభుత్వం పెట్టే నిబంధనల మేరకు ప్రతి రైస్ మిల్లు పనిచేయాలని.. లేకుంటే మిల్లు సీజ్ చేయడంతో పాటు కేసుల నమోదుకు కూడా వెనకాడబోమని స్పష్టం చేసింది. సీఎంఆర్(కస్టం మిల్లింగ్ రైస్) సకాలంలో ఇవ్వని రైస్ మిల్లర్లపై జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. కొందరు మిల్లర్లు ఆయా సీజన్‌లలో సర్కారు నుంచి ధాన్యం తీసుకోవడమే గానీ, గడువులోపు బియ్యం అప్పగించకపోవడంతో కఠిన చర్యలు చేపడుతున్నారు. మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 20మంది మిల్లర్లపై కేసులు నమోదయ్యాయి. గతేడాది మేలో మొదటగా ఓ మిల్లుపై క్రిమినల్ కేసు నమోదు చేయగా, ఇప్పటివరకు మొత్తం 14మంది మిల్లర్లపై ఆర్ఆర్ యాక్టుతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. మరో నలుగురిపై ఆర్ఆర్ యాక్టు, మరో ఇద్దరిపై క్రిమినల్ కేసులు పెట్టారు. ఈ కేసుల నుంచి తప్పించుకునేందుకు కొందరు మిల్లర్లు ఇప్పటికే శతావిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.



## ఇటుక బట్టీ.. కొల్లగొట్టె..!



- నిర్మల్ జిల్లాలో మాఫియాను తలపిస్తున్న ఇటుక దందా
- బొందల గడ్డలుగా మారుతున్న వ్యవసాయ భూములు
- నిబంధనలకు విరుద్ధంగా పంట పొలాల్లో బట్టీల నిర్వహణ
- దుర్వినియోగమవుతున్న ఉచిత విద్యుత్
- కార్మికుల శ్రమ దోపిడీ
- బట్టీల్లో మగ్గుతున్న బ్యాలం..
- ఫిర్యాదులు వస్తున్నా.. పట్టించుకోని అధికార యంత్రాంగం

ప్రభాత సమాచారం, ముథోల్

నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గంలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొందరు అక్రమార్కులు సాగు భూముల్లో యథేచ్ఛగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తు కొల్లగొట్టేస్తున్నారు. అన్నదాతల అమాయకత్వం, ఆర్థిక ఇబ్బందులను ఆసరగా చేసుకొని విలువైన సాగు భూములను ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో ఇటుక బట్టీల దందా మాఫీయాను తలపిస్తోంది. నిర్ణీత ధర అంటూ ఏమీ లేక పోవడంతో అడ్డగోలుగా అమ్మేస్తున్నారు. లైట్‌వెట్ ఇటుక పేరుతో ఒక్కో ఇటుకను రూ.12 నుంచి రూ.15 వరకు విక్రయించడంతో మధ్య తరగతి, సామాన్య ప్రజలు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు జంకుతున్నారు. పెట్టుబడికి మూడింతల లాభాలు గడిస్తున్నా వ్యాపారులు ఎలాంటి పన్నులు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల్లో గృహ నిర్మాణం పనులు ఊపందుకోవడంతో ఇటుక బట్టీల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. బట్టీల ఏర్పాటుపై ఎలాంటి నియంత్రణ లేక పోవడంతో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.

10

నిఘా





నాగోబా జారత హుండీ లెక్కింపు

## రూ.21,08,520

లక్షల ఆదాయం

## పైలట్ ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి



వివరాలు2లో

## ఎండలు షురూ..



- పగలు ఎండ.. రాత్రి చలి..
- అడవుల జిల్లాలో విభిన్న వాతావరణ పరిస్థితులు
- ఆదిలాబాద్ జిల్లాలో 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు
- 40 డిగ్రీల సెల్సియస్‌కు చేరువలో ఉష్ణోగ్రతలు
- ఫిబ్రవరిలోనే మొదలైన వేడి, ఉక్కపోత
- గరిష్ట ఉష్ణోగ్రతలు పెరగడంతో చలి తగ్గుముఖం
- రానున్న రోజుల్లో ప్రభావం చూపనున్న భానుడు-8

# పైలెట్ ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

## ప్రజావాణి బహిరంగ విచారణను ప్రారంభించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రారంభించిన పైలెట్ ప్రజావాణి బహిరంగ విచారణను గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ ప్రజావాణికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్,ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్‌తో పాటు ఐటీడీఏ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. మండలంలో గతంలో జిల్లా స్థాయిలో సమర్పించిన మొత్తం 257 దరఖాస్తులపై హియరింగ్ నిర్వహించారు. ఈ ప్రజావాణిపై కిసాన్ మిత్ర అనే స్వచ్ఛంద సంస్థ మారుమూల గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులు ఉన్నా లబ్ధి పొందలేని బాధితులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కానీ అనేక గ్రామాల్లో ఈ ప్రజావాణిపై అవగాహన లేకపోవడంతో అధిక సంఖ్యలో పాల్గొనలేదు. సమ్మక్క, కేస్లాగూడ, పిట్ట బొంగరంకు చెందిన ఆదివాసులు తమకు రుణ మాఫీ కాలేదని, పీఎం కిసాన్ పథకం అందలేదని ఫిర్యాదు చేశారు. పిట్ట బొంగరంకు చెందిన వెట్టి ఆనంద్ రావ్ తాను 157 సర్వే నెంలో ఉన్న 5.0 ఎకరాల భూమిని గత 30 ఏండ్లు నుంచి సాగుచేస్తున్నానని ఇంత వరకు తన పేరు మీద పట్టా కాలేదని కలెక్టర్ ముందు విన్నవించారు. గతంలో పని చేసిన ఓ వీఆర్వో కుమ్రా హీరామన్ పేరిట పట్టా చేశాడని మొరపెట్టుకున్నాడు. స్పందించిన కలెక్టర్ వారం రోజులలోపు సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. లేని యెడల ఐటీడీఏ సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో డిస్ప్యూట్ కేసును నమోదు చేయాలని ఆదేశించారు. కేస్లాగూడకు చెందిన గంగారాం తనకు గృహజ్యోతి కింద జీరో బిల్లు రావడం లేదని, రుణమాఫీ కాలేదని ఫిర్యాదు చేశారు. అనేక మందికి ఒకే కుటుంబంలో రెండు లక్షలకు పైన రుణం ఉన్న వారికి రుణ మాఫీ కాలేదని అధికారులు సమాధానమిచ్చారు. దాంతో పాటు అనేక మందికి గ్యాస్ సబ్సిడీ రావడం లేదని ఫిర్యాదులు చేశారు. మండలంలో మొత్తం 257 దరఖాస్తులు రాగా కేవలం 60 దరఖాస్తులు మాత్రమే పరిష్కారమయ్యాయి. ఈ ప్రజావాణిలో డీఆర్డీఓ రాథోడ్ రాజేశ్వర్, సీఈఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్, డీఎల్పీఓ ఫణీంద్ర రావ్, కిషన్ మిత్ర రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీ హర్ష, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు తదితరులు పాల్గొన్నారు.





---

పరీక్షల సమయంలో

# ఆందోళన చెందవద్దు

## విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
పరీక్షల పట్ల భయం లేకుండా ఒత్తిడికి గురికాకుండా పదవ తరగతి విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. గురువారం పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్లో సోషల్ బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ప్రీమెట్రిక్ వసతి గృహ పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టడీ, పరీక్షకు సంబంధించిన మెటీరియల్ ను కలెక్టర్ అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు పదో తరగతి చాలా ముఖ్యమని అన్నారు. పరీక్షల పట్ల భయం లేకుండా నిత్యం కష్టపడి పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు బోధనలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు కూడా వారిలోని భయాన్ని తొలిగించుకోవాలని సూచించారు. గత పరీక్షల్లో వచ్చిన ప్రశ్న పత్రాలను విశ్లేషించుకొని చదవాలన్నారు. ఇష్టంతో కష్టపడి చదివి ఉత్తీర్ణులవ్వాలన్నారు. ఎలాంటి సందేహాలున్న సబ్జెక్ట్ నిపుణులను అడిగితే వెంటనే వాటిని నివృత్తి చేస్తారన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ వెల్ఫర్ అధికారులు రాజలింగు, సునీత, స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, సబ్జెక్ట్ నిపుణులు కంటేశ్వర్, ప్రవీణ్, రమా కాంత్ రెడ్డి, విఠల్, సుశీల, మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య కిట్లతో గీత కార్మికులకు రక్షణ



**జన్నారం, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
కల్లు గీసేందుకు తాటి చెట్లు ఎక్కే గౌడన్నలకు కాటమయ్య కిట్లు ఎంతో రక్షణగా ఉంటాయని కాటమయ్య రక్ష సేఫ్టీకిట్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని బాదంపెల్లి గ్రామంలో ఇందన్‌పెల్లి, కిష్టాపూర్, జన్నారం, పొనకల్ గ్రామాలకు చెందిన గీతా కార్మికులకు లక్షెట్టిపేట ఎక్సైజ్ సీఐ సమ్మయ్య ఆధ్వర్యంలో కాటమయ్య రక్ష సేఫ్టీకిట్లతో ప్రత్యేక ట్రైనర్లతో శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో అక్కడి గీతా కార్మికులు తాటి చెట్లు ఎక్కేందుకు ఉపయోగిస్తున్న రక్షణ కిట్లను పరిశీలించిన తర్వాత కిట్లపై నిపుణులను సంప్రదించి ప్రభుత్వం వీటిని తయారు చేయించిం దన్నారు. తాటి చెట్టు ఎక్కేటప్పుడు గాని దిగేటప్పుడే గాని ప్రమాదం జరగకుండా ఉంటుందని అన్నారు. గీతా కార్మి కులందరికి శిక్షణ అనంతరం రక్షణ కిట్లను అందజేస్తామ న్నా రు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ మౌనిక, బాదంపెల్లి గౌడ సంఘం అధ్యక్షులు నాయిని సత్యాగౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి రవి, గౌడ సంఘం జిల్లా నాయకులు శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి




**జన్నారం, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ పేరు మీద జన్నారం మండలంలో విధిస్తున్నా ఫారెస్ట్ ఆంక్షలను తొలగించాలని 'నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్ అన్నారు, గురువారం మంచిర్యాల కేంద్రంలోని జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ) కార్యాలయం నుందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. తరువాత జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించి సమస్యను వివరించారు. అనంతరం రామ్ ప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మంచిర్యాల జిల్లా జన్నారం మండల ప్రజలు కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పేరు మీద అటవీ అధికారులు విధిస్తున్నా ఆంక్షల వాళ్ల అనేక అవస్థలు ఎదుర్కొవడం జరుగుతుందని, అది గత కొన్ని రోజుల నుండి తీవ్ర రూపం దాల్చిందని, స్థానిక అటవీ అధికారులు చెక్ పోస్ట్‌ల వద్ద స్థానికులతో దురుసుగా ప్రవర్తించడం, అడ్డగోలుగా సెస్ వసూళ్లు చేయడం స్థానికులను కూడా గుర్తింపు కార్డులు అడుగుతుండటంతో జన్నారం మండలం, తెలంగాణ రాష్ట్రం, భారత దేశంలో ఉందా! లేకపోతే వేరే దేశంలో ఉన్న అనే ఆలోచనకు రావడం జరుగుతుందని, అంతేకాకుండా జన్నారం మండలం జగిత్యాల, నిర్మల్, ఆదిలాబాద్ మూడు జిల్లాలతో సరిహద్దును పంచుకుంటూ అభివృద్ధి చెందడానికి ఎంత అవకాశం ఉన్న కూడా అటవీ శాఖ విధిస్తున్నా ఈ అనవసరమైన ఆంక్షల వల్ల అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. అటవీ అధికారుల అనాలోచిత చర్యలతో విసుగు చెందిన మండల ప్రజలు ఫారెస్ట్ అధికారులకు ఎలాంటి వస్తువులు ఇవ్వమని, తమ వ్యాపార సంస్థలలో నోటీసులు అంటించడం జరిగిందన్నారు. ఈ సమస్య ఇంకా తీవ్ర రూపం దాల్చక ముందే అధికారులు చొరవ తీసుకొని జన్నారం మండలంలో విధిస్తున్నా అటవీ ఆంక్షలు ఎత్తివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు రాకేష్, ఆదిత్య, అభిరామ్, సల్మాన్ పాల్గొన్నారు.



అనుమానిత వ్యక్తులు కనిపిస్తే

# 100కు కాల్ చేయాలి

## భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్

**కుభీర్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
ఇటీవల గ్రామంలో ఉన్న ఆలయలో అధికంగా వరుస దొంగతనాలు జరరుగుతున్నా నేపథ్యంలో నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు భైంసా సబ్ డివిజనలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌లో ఉన్న సిబ్బందితో గురువారం భైంసా ఎఎస్పీ అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో కుభీర్ మండలంలోని సోనారి గ్రామంలో కమ్యూనిటీ కంటక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఉదయం సమయంలో పోలీస్ బలగలతో గ్రామమలో ప్రతి ఇంటి ఇంటికి సోదలు నిర్వహించారు.ఇందులో గ్రామంలో ఎలాంటి పత్రాలు లేకుండా ఉన్న 50 ద్విచక్రా వాహనాలు ఒక్క ఆటో ను గుర్తించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదల బారినపడి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది. దింతో మద్యం తాగి వాహనాలు నడిపినట్టుళ్ళితే వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. అదే విదంగా మైనరాలకు బైకులు కార్లు ఇచ్చినట్లుతే ముందుగా వారి తల్లిదండ్రులపై కేసు పెట్టడతామనారు అదే విదంగా గ్రామంలో ఎవరైనా నిషేధిత గంజాయి రవాణా చేస్తునట్లు గాని విక్రహిస్తునట్లు తెల్సిన వెంటనే పోలిసులకు సమాచారం అందించాలన్నారు. ఎలాంటి సమాచారం లేకుండానే కొందరు 100కు డైల్ చేయడం జరుగుతుందని అన్నారు.వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ముక్యంగా గ్రామమలో వరుస దొంగతనాలు జరుగుతున్నా విషయం అందరికి తెలిసిన విషయం కాబట్టి గ్రామంలో ప్రధాన విధుల గుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసువాలని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా వంద మందితో సమానమని అన్నారు.ఈ కార్యక్రమంలో భైంసా రూరల్ సిఐ నైలు కుబీర్ ఎస్ఐ రవీందర్ భైంసా కుంటలు మాలిక్, భాస్కర చారి, పోలీస్ సిబ్బంది గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# తానాజీ సేవలు మరువలేనివి

**జన్నారం, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండల అదనపు ఎస్ఐ తానాజీ చేసిన సేవలు మరువలేనివని బీజేపీ మంచిర్యాల జిల్లా నాయకుడు గోలి చందు అన్నారు. అదనపు ఎస్ఐ తానాజీ ఇటీవల గుండె పోటుతో మృతిచెందారు. దీంతో గురువారం జన్నారం పట్టణంలో తానాజీ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాల మౌనం పాటించారు. సందర్భంగా వారు మాట్లాడుతూఅదనపు ఎస్ఐగా తానాజీ జన్నారం మండల ప్రజలతో మమేకమై పని చేశారన్నారు. తానాజీ చేసిన సేవలను మండల ప్రజలు గుర్తుపెట్టుకుం టా రన్నారు. కార్యక్రమంలో పలువురు హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

■ జిల్లా పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

వేసవి కాలం సమీపిస్తున్నందున జిల్లాలో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నిరంతరంగా నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి, మిషన్ భగీరథ అధికారులతో కలిసి ఎ.ఈ.లు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో వేసవిలో త్రాగునీటి సరఫరా నిర్వహణ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో జిల్లాలోని ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా నిరంతరాయంగా సరఫరా చేసే విధంగా కార్యచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలోని మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలలోని వార్డులకు అవసరమైన మేరకు త్రాగునీటిని అందించాలని, పైపైన్ల మరమ్మతులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేసి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ





కార్యక్రమంలో పైపైన్ల లీకేజీ కారణంగా కలుషిత నీరు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అనుమానిత నీటిని పరీక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి వేసవి కాలంలో నీటిని అందించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తాగునీటిని అందించే ఓవర్హెడ్ ట్యాంక్లను సమయానుసారంగా శుభ్రపరచాలని, మున్సిపల్ పరిధిలోని వార్డులలో ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు. గత 3-4 సంవత్సరాలుగా జిల్లాలో తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి పూర్తి వివరాలతో నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల సాకారం



**దహేగాం, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

దశాబ్దాల కల సాకారమయ్యిందని దహేగాం మండల మాజీ జడ్పీటీసీ రామారావు అన్నారు. గురువారం దహేగాం మండల కేంద్రంలో గ్రామస్తులు, నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బొప్పారం వరకు రూ. 3. 13కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్ళ నుండి రోడ్డు కోసం ఎదురు చూశామని నేటికి కల నెరవేరిందన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

**లక్షెటిపేట, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

లక్షెటిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మోదెల గ్రామం పత్తి చేను ఏరియాలోని పొదలలో ఏర్పాటు చేసిన పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు గురువారం దాడులు జరిపారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, ఐదుగురు పరారీలో ఉన్నట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్ కుమార్, ఎస్సైలు ఉపేందర్, లచ్చన్నలు తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 13,120 నగదు, 3 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.



# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయండి



**ముథోల్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

మాటలు ఎక్కువ హామీలు తక్కువ ఇది కాంగ్రెస్ పార్టీ దుస్థితి అని బీజేపీ నాయకులు విమర్శించారు. నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు పుట్నాల సాయినాథ్ పటేల్, మాజీ జెడ్పిటిసి. పోగుల రాజేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పూట కొక మాట మాట్లాడుతూ ప్రజలకు,రైతులకు ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ,తులం బంగారం,డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. బీసీలకు మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి తగిన గుణపాఠం చెబుతామని అదే విధంగా గతంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పూట కోక్క కండువా మారుస్తూ నియోజకవర్గం ప్రజలను మోసం చేశారన్నారు. వారి సొంత ఆస్తులు కాపాడుకోవడానికి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళుతున్నారని ఎద్దేవ చేశారు. స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ ముథోల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్నారన్నారు. వసంత పంచమి రోజు కాంగ్రెస్ నాయకులు భక్తులకు సేవలందించకుండా వీఐపీలకు దర్శనాలు కల్పిస్తూ వారి వద్ద నుండి డబ్బులు దండుకున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుంటే ఈ స్థానిక సంస్థలు ఎన్నికల్లో మా సత్తా చూపిస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సాయినాథ్‌ను కిరుగుల్ గ్రామానికి చెందిన పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## 18వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు

**మంచిర్యాల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

తమకు రావాల్సిన బెనిఫిట్స్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శాలివాహన పవర్ ప్లాంట్ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 18వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కార్మిక సంఘం అధ్యక్షుడు కుంటాల శంకర్ మాట్లాడుతూ పవర్ ప్లాంట్‌ను మూసి వేసి 26 నెలలు గడుస్తున్నా తమకు న్యాయబద్ధంగా రావాల్సిన బెనిఫిట్స్‌ను చెల్లించడం లేదన్నారు. ప్లాంట్ యజమాని, ప్రస్తు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య తమ బెనిఫిట్స్ విషయమై మొర పెట్టుకున్నా ఆయన పట్టించుకోవడం లేదని, బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు యాజమాన్యానికి తొత్తులుగా మారి కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ సెటిల్మెంట్ కాకుండా చూస్తున్నారన్నారు. పర్సంటేజీల కోసం ఆశ పడి కార్మికులను



ఆర్థికంగా మోసం చేస్తున్న అలాంటి నాయకులకు తగిన గుణపాఠం చెప్పేందుకు కార్మిక సంఘం నాయకులమంతా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నిమ్మరాజుల సత్యం, ఉపాధ్యక్షుడు కాయితి శ్రీనివాస్, కోశాధికారి పెంట సత్యం, ఆసరి రాజయ్య, సిరిపురం తిరుపతి, కాయితి బుచ్చయ్య, ఈసారపు శంకర్, సిహెచ్. చందు, ఆసరి పోశం, కార్మికులు పాల్గొన్నారు.

## రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సులకు శిక్షణ

**మంచిర్యాల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబిసిలలో డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆర్.ఆర్.బి., ఎస్.ఎస్.సి., బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సులకు ఉచిత అందించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం, బీసీ స్టడీ సర్కిల్-ఆదిలాబాద్ సంచాలకులు జి.ప్రవీణ్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి 4 నెలల ఉచిత శిక్షణ ప్రారంభించడం జరుగుతుందని, అభ్యర్థులకు బుక్ ఫండ్, ప్రతి నెల స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, అభ్యర్థుల ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులకు ఈ నెల 9వ తేదీ లోగా ఆన్లైన్ www.tgbcstudycircle. cgg. gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల 12 నుండి 14వ తేదీ వరకు ధృవపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 08732-221280 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. ఆసక్తిగల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం సూచించారు.

# ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న కెప్టెన్ జగ్రామ్ అంతర్వేది డాక్టరేట్ పట్టా అందుకున్నారు. రసాయన శాస్త్రంలో, ‘స్పెక్ట్రోస్కోపిక్ స్ట్రక్చరల్ ఎలక్ట్రికల్ ట్రాన్స్పోర్ట్ ప్రాపర్టీస్ ఆఫ్ బేరియం ఆక్సైడ్ కంటైనింగ్ జింక్ బోరేట్ గ్లాస్ సిస్టం డోపుడు విత్ ఆల్కలీ ఆక్సైడ్స్” అనే అంశంపై ప్రొఫెసర్ టి. గంగాధర్ మార్గదర్శకత్వంలో చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకోనున్నారు. పరిశోధన వల్ల భవిష్యత్తులో పర్యావరణ హిత గ్లాస్ పాలిమర్లను రూపొందించే అవకాశం కలుగుతుంది. డాక్టరేట్ పట్టా పొందిన అంతర్వేదిని కళాశాల ప్రిన్సిపాల్ సంగీత అధ్యాపకులు అరుణ్ కుమార్, శ్రావణి, శ్రీధర, జోత్స్న మంజుల, సంతోష్ కుమార్, రమాకాంత్ గౌడ్, చక్రవర్తి, రవి కిరణ్ రాజ్ కుమార్, అష్రఫ్ అలీ, రాజేశ్వర్ సన్మానించి, అభినందనలు తెలిపారు.



# 'వై' జంక్షన్ సమస్య పరిష్కారానికి చర్యలు

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

సోన్ మండలం కడ్తాల్ గ్రామ సమీపంలోని జాతీయ రహదారి 'వై' జంక్షన్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సోన్ మండలం కడ్తాల్ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, కడ్తాల్ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కడ్తాల్ జాతీయ రహదారి 'వై' జంక్షన్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారిపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, వారి సమస్యను పరిష్కరించేందుకై సంబంధిత అధికారులందరితో ఇప్పటికే సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆర్డీఓ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఇప్పటికే సమస్యాత్మక ప్రదేశానికి వెళ్లి వాహనాల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించిందన్నారు. రహదారి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంతోపాటు, శాశ్వత పరిష్కారం పూర్తయ్యేలోపు తాత్కాలికంగా ప్రమాదాలను నివారించేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారి సమస్య పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులతో వివరాలను తెలుసుకున్నారు. సమస్య శాశ్వత పరిష్కారానికి పూర్తి వివరాలతో ప్రాజెక్టు రిపోర్టును సిద్ధం చేయాలన్నారు. కడ్తాల్ గ్రామం నుంచి నిర్మల్ వైపుకు వాహనాలు మళ్లే దారిలో తాత్కాలిక రహదారి విభాగినులను ఏర్పాటు చేసి, భారీ వాహనాలు మళ్ళుతాయో లేదో తెలుసుకునేందుకు పరిశీలనాత్మకంగా అధికారులు, గ్రామస్తుల సమక్షంలో ఆర్టీసీ బస్సులను తిప్పి చూడాలన్నారు. వీలైనంత త్వరగా గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్తుల నుంచి సమస్య పరిష్కారానికి సూచనలను తీసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్రా రెడ్డి లు, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, జాతీయ రహదారుల అధికారి ప్రసన్న, ఆర్టీవో దుర్గప్రసాద్, సోన్ మండల తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, కడ్తాల్ గ్రామస్తులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## గుండెపోటుతో ఒకరి మృతి

**మంచిర్యాల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీరోడ్డుకు చెందిన ప్రైవేటు ఉపాధ్యాయుడు బాపురెడ్డి గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. ఉదయం షటిల్ ఆడుతుండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో స్థానికులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. ఆర్థిక సమస్యలు కూడా బాపు రెడ్డి మృతికి కారణం కావచ్చని స్థానికులు చర్చించుకుంటున్నారు. అయితే ఆర్థిక ఇబ్బందులతో బాపురెడ్డి 15 నెలల క్రితం చెన్నూరుకు చెందిన సతీష్ వద్ద రూ.20లక్షలు అప్పు తీసుకున్నాడు. ఆ డబ్బుల విషయమై బాపురెడ్డిని పలుమార్లు సతీష్ ఒత్తిడికి గురి చేయడంతో బాపురెడ్డి తీవ్ర మనస్థాపానికి గురయ్యాడని మృతుడి భార్య సరిత పోలీసులకు ఫిర్యాదు చేసింది.. డబ్బుల కోసం ఒత్తిడి చేసిన సతీష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు



**బోథ్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్‌కు సమీపంలో వాహనాలను సీఐ వెంకటేశ్వరావు, ఎస్సై ప్రవీణ్ కుమార్‌లు గురువారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని, అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీగా దేశీదారు స్వాధీనం

**బెజ్జూర్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

సిరిపూర్‌లో భారీగా దేశిదారు బాటిళ్లు పట్టుకున్నట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు, కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం, కౌటాల సీఐ ముత్యం రమేష్ ఆదేశానుసారం సిర్పూర్(టి) పోలీసు స్టేషన్ పరిధిలో మహారాష్ట్రలోని గోండుబిబ్రి నుండి సిర్పూర్ (టి)మండలానికి మోటార్ సైకిల్‌పై గురువారం అక్రమంగా తరలిస్తున్న 240 దేశిదారు క్వాటర్ బాటిళ్లను పట్టుకున్నట్లు సిరిపూర్ ఎస్సై కమలాకర్ తెలిపారు.. వీటి విలువ రూ. 13,500 ఉంటుందని, గోండుబిబ్రికి చెందిన చంద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, బైక్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.



# నగర అభివృద్ధిపై ఇంజినీర్లకు అవగాహన





**మంచిర్యాల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల నగర అభివృద్ధిపై గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో మిలిటరి ఇంజనీరింగ్ సర్వీసెస్‌లో ఉద్యోగాలు చేస్తున్న ఇంజనీర్లకు మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించారు. పారిశుధ్య సౌకర్యాలు, వ్యర్థాల నిర్మూళన, మౌలిక సదుపాయాలు, నీటి సరఫరా, ప్రజల ఫిర్యాదుల పరిష్కారంపై పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు, డంపింగ్ యార్డ్స్, గ్రేవ్ యార్డ్స్, నర్సరీలు, రోడ్లు తదితర అంశాలపై అవగాహన పొందారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్ మసూద్ అలీ, మున్సిపల్ మేనేజర్ విజయ్‌కుమార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సంపత్, టీవో అఫ్రీనా, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఇంజినీర్లు పాల్గొన్నారు.

## ఎంపీడీఓల కార్యవర్గం ఎన్నిక

**మంచిర్యాల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**



జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎం.మోహన్ (చెన్నూరు ఎంపీడీవో), ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ (తాండూర్ ఎంపీడీవో), ఉపాధ్యక్షునిగా బి.గంగామోహన్ (భీమిని ఎంపీడీవో), కోశాధికారిగా ఎం.దేవేంధర్ రెడ్డి (నెన్నెల ఎంపీడీవో), ఈసీ మెంబర్లుగా ఎన్.రాజేశ్వర్ (మందమర్రి ఎంపీడీవో), జె.ఆర్.ప్రసాద్ (దండేపల్లి ఎంపీడీవో)లు ఎన్నికయ్యారు.

## రేషన్ డీలర్‌పై కేసు నమోదు



**మంచిర్యాల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలోని రేషన్ షాపు నెంబర్-15ను రెవెన్యూ అధికారులు అధికారులు సీజ్ చేశారు. ఆ షాపులో కోటా కంటే అధికంగా బియ్యం నిల్వ ఉన్నట్లు సమాచారం రావడంతో గురువారం తహసీల్దార్ రఫతుల్లా హుస్సేన్, డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్ తనిఖీ చేశారు. దుకాణానికి కేటాయించిన కోటా కంటే 9 క్వింటాళ్ల బియ్యం అదనంగా ఉండటంతో షాపును సీజ్ చేశారు. డీలర్ వెంకటస్వామిపై కేసు నమోదు చేశారు.

## ఒకరిపై అట్రాసిటి కేసు నమోదు

**మంచిర్యాల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

కులం పేరుతో దూషించి, దాడికి యత్నించిన ఒకరిపై అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రమోద్ రావు తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని కాంట్రాక్టర్ బస్తీకి చెందిన సాయి బాబా అనే వ్యక్తి జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల శివారులో తాడిపత్రి రవీంధర్ రెడ్డి, గోదారి రవిలు కలిసిన చేసిన వెంచర్‌లో రూ.31,50,000లతో (ఒక్కో ప్లాటుకు రూ.15,75,000) రెండు ప్లాట్లు కొనుగోలు చేశాడు. సాయిబాబా పేరిట భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా రవీందర్ రెడ్డి బాధితుడిని కులం పేరుతో దూషిస్తూ దాడికి యత్నించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడని, ఈమేరకు రవీందర్ రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన




**మంచిర్యాల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని సహకార సంఘాల సిబ్బందికి, ఫెర్టిలైజర్ ఇన్‌పుట్ డీలర్స్‌కు, పంటలలో ఎరువుల యాజమాన్యంపై రైతుల సహకార సంస్థ ఇఫ్కో ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ఇఫ్కో తెలంగాణ మార్కెటింగ్ మేనేజర్ శంకర్, జిల్లా కోఆపరేటీవ్ అధికారి బి.సంజీవరెడ్డి, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ శివకృష్ణ, మంచిర్యాల ఏడీఏ అనిత, ఇఫ్కో మంచిర్యాల మేనేజర్ కోరె శ్రీధర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కపా శంకర్ మాట్లాడుతూ ఇఫ్కో దేశంలో 35వేల ప్రాథమిక ససహకార సంఘాలతో భాగస్వామ్యం పొంది ప్రపంచంలోనే అతిపెద్ద సహకార సంస్థగా రూపొందిందన్నారు. వ్యవసాయంలో అధిక రసాయన ఎరువులు వినియోగించడం వల్ల నేల సారం తగ్గడమే కాకుండా సమస్యాత్మక నేలలుగా మారుతున్నాయన్నారు. దీనికి ప్రత్యామ్నా యంగా ఇఫ్కో సంస్థ నానా యూరియా, నానా డీఏపీ ఎరువులను వాడాలని రైతులకు సూచించారు. రసాయనిక ఎరువుల అధిక వినియోగం వల్ల నేల, నీరు కాలుష్యమవుతుయని అన్నారు. సంజీవ రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాలను బలోపేతం చేయ డం వల్ల రైతులకు మేలు కలుగుతుందన్నారు. నానా యూరియా, నానా డీఏపీ ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచుతామ న్నారు. ఏడీఏ అనిత మాట్లాడుతూ పంటల్లో నేరుగా యూరియా, డీఏపీ కాకుండా సూక్ష్మ ఎరువులను అందిస్తేనే మొక్కలు ఆరోగ్యంగా ఎదిగి మంచి దిగుబడులు అందిస్తాయన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు 15 నామినేషన్లు

## గ్రాడ్యుయేట్ స్థానానికి 12 - ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 3 దాఖలు




**(ప్రభాత సమాచారం, ప్రతినిధి ఆదిలాబాద్)**

మెదక్-నిజామాబాద్-కరీంనగర్- ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గురువారం 15 నామినేషన్లు దాఖలయ్యాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 12 మంది నామినేషన్ వేయగా టీచర్స్ ఎమ్మెల్సీకి ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్లు స్వీకరించారు. పట్టభద్రుల స్థానానికి సంగారెడ్డి జిల్లా కంది మండలానికి చెందిన లంటు చంద్రశేఖర్, కరీంనగర్ లోని విద్యానగర్ కు చెందిన యాదగిరి శేఖర్రావు తరపున సచ్చునూరి సురేందర్, మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన మేకల అక్షయ్ కుమార్, నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం చిట్టాపూర్కు చెందిన అబ్బగోని అశోక్ గౌడ్, నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన దేవతి శ్రీనివాస్, నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం పేరుందేవి గూడేనికి రైకల సైదులు, జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం గుండంపల్లికి చెందిన గుయ్య సాయికృష్ణమూర్తి, కరీంనగర్ నగరానికి చెందిన ఎడ్ల సాయి కృష్ణప్రియ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్లు దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన దొడ్ల వెంకటేశం, మంచిర్యాల జిల్లా తిరుమలగిరి కాలనీకి చెందిన కొమిరెడ్డి మహేశ్, నిజామాబాద్కు చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కొసునూరుపల్లికి చెందిన వేముల విక్రమ్ రెడ్డి నామినేషన్ వేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మెదక్ జిల్లా టేకుమల్ మండలం ఎల్లుపేట గ్రామానికి చెందిన మామిడి సుధాకర్రెడ్డి, సికింద్రాబాద్ ఈస్ట్ మారేడుపల్లికి చెందిన మల్కా కొమురయ్య, సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం న్యూ మల్కాపూర్కు చెందిన వై. అశోక్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. కాగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి ఇదివరకే నామినేషన్ వేసిన ఆదిలాబాద్ జిల్లా యాపల్గూడకు చెందిన మంచి కట్ల ఆశమ్మ మరో రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఇదివరకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేసిన మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడేనికి చెందిన కంటె సాయన్న మరో సెట్ సమర్పించారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీకి ఇదివరకే నామినేషన్ దాఖలు చేసిన కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సిలివేరి శ్రీకాంత్ మరో సెట్ నామినేషన్ అందజేశారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభం నుంచి ఇప్పటివరకు పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు కలిపి మొత్తం 28 మంది నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో 21 మంది గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి, ఏడుగురు టీచర్స్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేశారు.

# ఆలోచన శక్తి పెంచుకోవాలి



**జైపూర్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు ఆలోచన శక్తి పెంచుకోవాలని జిల్లా సైన్స్ అధికారి మధుబాబు తెలిపారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో గురువారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విజ్ఞాన మొబైల్ సైన్స్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు వివిధ రకాల సైన్స్ కృత్యాలపై ఆయన వివరించారు. విద్యార్థులు ప్రకృతిని చూసి విజ్ఞానాన్ని పెంచుకోవాలని తెలిపారు. విద్యార్థుల భాగస్వామ్యంతో 30కి పైగా చేసిన కృత్యాలు ఆలోచింపజేశాయి. పాఠశాల ప్రత్యేకాధికారి ఫణిబాల, విజ్ఞాన ల్యాబ్ ఉపాధ్యాయులు లక్ష్మణ్, భారతీదేవి, పద్మ, మంజుల పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహణ సందర్శనకు అనుమతి ఇవ్వాలి



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

హైదారాబాద్లోని 125 అడుగుల డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహ సందర్శనను నిలిపివేయడం సరికాదని భీమ్ ఆర్మీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు షేక్ షకీల్ అన్నారు. విగ్రహ సందర్శన యథావిధిగా కొనసాగించాలని కోరుతూ గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవికి నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రపంచ దేశాలకు స్ఫూర్తివంతమైన అంబేద్కర్ విగ్రహ సందర్శన లేకుండా నిర్బంధించడం సరికాదన్నారు.

# ఆదివాసీల సమస్యలు పరిష్కరిస్తాం

**ఉట్నూర్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీ గిరిజన గుడాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని మౌలిక వసతు లను ఏర్పాటు చేయటం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్సుగుణక్క తెలిపారు. ఓరుగల్లు వన్యప్రాణుల సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలోని సభ్యుల బృందం గురువారం స్థానిక సుగుణక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీల స్థితిగతులపై సుదీర్ఘంగా చర్చించారు.

# ఎన్నికల కోడ్ను పకడ్బందీగా అమలు చేయాలి



## కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ శాసన మండలి ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్పీ శ్రీనివాసరావు, సబ్కలెక్టర్ శ్రద్ధాశుక్లా, అదనపు కలెక్టర్ డేవిడ్తో కలిసి సంబంధిత శాఖాధికారులతో కలిసి పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పా టు చేసిన 17 పోలింగ్ కేంద్రాల పరిధిలో 416 మంది ఉపాధ్యాయులు, సుమారు ఆరువేల మంది పట్టభద్రులు ఉన్నారన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని, నిబంధనల ప్రకారం రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్లు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎంసీఎంసీ కమిటీ ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రచారాలను నిశితంగా పరిశీలిస్తామని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి అవసరమైన అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గూడెంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**దండేపల్లి, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి మండలం గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి దేవాలయంలో గురువారం స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో స్వామివారి చిత్రపటాలను, పూజా సామగ్రిని సత్యదేవుడి సన్నిధి ప్రధానాలయం వరకు వాయిద్యాలు, వేదమంత్రోచ్చారణల మధ్య ప్రధాన ఆలయం వరకు తీసుకెళ్లి సత్యదేవుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారికి నిత్యవిధి, ప్రబోదిక ఆరగింపు, తీర్థ ప్రసాదాల గోష్ఠి, విశ్వకేనాధారణ, దీక్ష కంకణధారణ ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా జరిపించారు. ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన రఘుస్వామి, సంపత్స్వామి, సురేష్స్వామి, వేధ పండితులు దుద్దిళ్ల నారాయణశర్మ వేదమంత్రోచ్చారణల మధ్య బ్రహ్మోత్సవ కార్యక్రమాల పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని బ్రహ్మోత్సవాలను తిలకించారు. ప్రధాన ఆలయ ప్రాంగణంలో సప్తహ భజన మండపంలో స్వామి వారిని ప్రతిష్ఠించి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ భజనాలు వారం రోజుల పాటు కొనసాగనున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చ కులు, భక్తులు, భజనపరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ డైరీని ఆవిష్కరించిన డీఈఓ




**ఆదిలాబాద్,ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో నూతన 2025వ సంవత్సర డైరీలను రూపొందించారు. గురువారం జిల్లా విద్యాధికారి ప్రణిత చేతుల మీదుగా ఆమె కార్యాలయంలో నాయకులు ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భగా డీఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.. ప్రభుత్వం విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం పాటుపడుతుందన్నారు. దేశంలోనే మొట్ట మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకె అన్ని విద్యార్థి సంఘాలు పాటుపడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గేడం కేశవ్, జిల్లా నాయకులు రమేష్, శైలజ, వైశాలి, పూజ, మౌనిక, శారద, ప్రవీణ్ పాల్గొన్నారు.

# ధ్వజస్తంభం ఏర్పాటుకు రూ.2.5 లక్షల విరాళం

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని అపురూప హరిహర ధర్మ క్షేత్ర ఆలయ ప్రతిష్టాపన సందర్భంగా టీచర్స్ కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కూడాల రవీందర్ ద్వజస్తంభం ఏర్పాటుకు ఆయన రూ. 2.5 లక్షల నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు బండి అశోక్కు గురువారం ఆలయంలో నగదును అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో అర్చకులు దామోదర గురుస్వామి, కమిటీ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, భక్తులు సూది నరేష్, లింగన్న, ఆశన్న, బారె శ్రీధర్, పోతన్న, ఉషాన్న, శివకుమార్ పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**నెన్నెల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యసేవలు అందిచాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించారు. ఖాళీ పోస్టులు, సిబ్బంది గూర్చి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైన మందులను నిల్వ ఉంచుకోవాలన్నారు. అనంతరం నెన్నెల, ఘన్‌పూర్, జోగాపూర్ ప్రాథమిక పాఠశాలల్లో ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపడు తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. మార్చి లోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, కిచెన్ షెడ్లు, ప్రహరి ఉండేలా చూడాలన్నారు. పూర్తి చేసిన పనులను రికార్డు చేసి వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. అవసరమైన చోట పనుల కోసం ప్రతి పాదనలు పంపిస్తే వెంటనే నిధులు మంజూరు చేస్తామన్నారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని విధాల సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు టీచర్లు కృషి చేయాల న్నారు. నాన్యమైన విద్య అందిస్తే విద్యార్థులు తప్పకుండా వస్తారని పేర్కొన్నారు. ప్రతి నెల పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి వారి పిల్లల పురోగతిని ప్రత్యక్షంగా చూపిస్తే సర్కారు బడులపై నమ్మకం పెరుగుతుందని చెప్పారు.



తరగతి గదుల్లోకి వెళ్లి పిల్లలతో మాట్లాడారు. విద్యార్థులతో పాఠాలు చదివించి వారి విద్యా సామర్థ్యాన్ని పరీక్షించారు. బోర్డుపై లెక్కలు చేయించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి, మెనూ అమలు గూర్చి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఘన్‌పూర్‌లో కిచెన్‌షెడ్ నిర్మాణా నికినిధులు మంజూరు చేస్తామన్నారు. ఆయన వెంట తహసిల్దార్ సబ్బ రమేష్, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఏపీవో నరేష్ తదితరులు ఉన్నారు.



### పది ఫలితాల్లో జిల్లాను

# ముందంజలో నిలపాలి

## అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)** పదో తరగతి వార్షిక ఫలితాల్లో జిల్లాను ముందంజలో నిలపాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ఎస్‌వోలు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో పదవ తరగతి వార్షిక పరీక్షలల్లో ఉత్తమ ఫలితాల సాధన దిశగా చేపట్టాల్సిన చర్యలపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పదోతరగతిలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలపాలని, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ఉపా ధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వార్షిక పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలని, ఎలాంటి ఒత్తిడి, అపోహలు లేకుండా ఏకాగ్రతతో చదవాలన్నారు. మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ లాంటి సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు సా యంత్రం, ఉదయం అదనపు తరగతులు నిర్వహించా లని ఆదేశించారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతీరోజు అయిదు పాఠశాలలను సందర్శించాలని, ప్రధానోపాధ్యాయులు తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయుల బోధన సరళిని పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో పరీక్షల కమిషనర్ ఉదయ్‌బాబు, శ్రీనివాస్, ఎంఈ వోలు, ప్రధానోపాధ్యాయులు, ఎస్‌వోలు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)** తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అడ్ డెవలప్‌మెంట్ (టాస్క్) కేంద్రంలో అభ్యర్థులకు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్‌ను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ డెవలపమెంట్ సెంటర్ ఆద్వర్యంలో అందిస్తున్న నైపుణ్య శిక్షణను వినియోగించుకుని భవిష్యత్‌లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో టాస్క్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# 5పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

**నెన్నెల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)** వచ్చే వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్ తెలిపారు. గురువారం నెన్నెల మండల కేంద్రంలో ఐదు ఎంవీఏ సామర్థ్యం ఉన్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ను ఆయన ప్రారంభించారు. మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో నిరాంటకంగా విద్యుత్ సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు.



# కలెక్టరేట్ ఎదుట సెకండ్ ఏఎన్ఎంలు ధర్నా



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)** సెకండ్ ఏఎన్ఎం సమస్యలను పరిష్క రించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ డిమాండ్ చేశారు. ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో గురువారం సెకండ్ ఏఎన్ఎంలు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు సెకండ్ ఏఎన్ఎంల పోస్టులు పెంచాలని, 100 శాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలని, అర్హత గల వారికి 10 లక్షల గ్రాట్యుటీ, హెల్త్ ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించ డంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఏడు నెలల పీఆర్సీను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఎంహెచ్‌వో కార్యాలయంలో సమ్మె నోటీసులు ఇచ్చారు.

### అక్రమంగా తరలిస్తున్న

# బియ్యం పట్టివేత

**వాంకిడి, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బుధవారం రాత్రి పట్టుకు న్నారు. ఎన్ఫోర్స్మెంట్ డీటీ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఘాట్ జనగాం గ్రామం వద్ద ఏపీ 25 క్వీ 1955 నెంబర్‌గల సుమో వాహనంలో బియ్యం లోడ్ చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చేసి 14 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని సుమో డ్రైవర్ షేక్ మున్నా, వాహన యాజ మాని షేక్ ముస్తాఫ్ అలీలతో మహారాష్ట్ర లకాడ్ కోట్‌కు చెందిన బియ్యం కోనుగోలుదారుడు ఖలీల్ పై ఈసీ - యాడ్ 1995 ప్రకారం 6-ఏ కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని రైతు మృతి



**ఖానాపూర్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)** ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామనికి చెందిన పన్నెల భీమేశ్ (54) అనే రైతును గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో భీమేశ్ అక్క డికక్కడే మృతిచెందాడు. భీమేశ్ మృతి చెందడంతో ఆగ్రామంలో విషాధచాయలు నెలకొన్నాయి. మామడ ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాలు మేరకు ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామానికి చెందిన భీమేష్ అనే రైతు నిర్మల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని స్వగ్రామం సుర్జాపూర్‌కు తిరిగి మోటర్ బైక్‌పై వస్తుండగా మార్గ మధ్యంలో మామడ మండలం దిమ్మదుర్తి గ్రామ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడం తో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. ఆయనకు ఇద్దరు కుమారులు, భార్య తిరుమల ఉన్నారు. మృతుని కుమారుడు సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### ఎస్సీ వర్గీకరణ బిల్లును

# వెంటనే రద్దు చేయాలి

**మామడ, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)** అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షులు మధుకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా గురువారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఆర్టికల్ 341 ప్రకారం రాజ్యాంగబద్ధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి ఎస్సీ వర్గీకరణ చేయాలన్నారు. అనంతరం బిల్లు పత్రాలను దహనం చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ లక్ష్యం

# దిశగా పనిచేయాలి

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)** కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్), యాసంగి 2024-25 లక్ష్యాల సాధన దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి భారత ఆహార సంస్థ జనరల్ మేనేజర్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సంచాలకులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నిజిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల శాఖాదికారులు, మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎంఆర్, యాసంగి 2024-25 లక్ష్యాల సాధన దిశగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబందనల ప్రకారం రైతుల వద్ద నుం చి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి ట్యాగింగ్ కలిగిన రైస్ మిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా తరలించాలని తెలిపారు. నిర్ధేశిత సీఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విదంగా అధికారులు, రైస్ మిల్లర్ల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌరసరఫరాల రంగంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా అధిగమిస్తూ లక్ష్య సాధనకు పూర్తిచేయాలని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని జిల్లాలో అర్హత కలిగిన ప్రతి రైతుకు సంక్షేమ ఫలాలు అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలతాడు చోరీకి విఫలయత్నం

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
మహిళ మెడలోని పుస్తెలతాడును దొంగిలించేందుకు ఓదుండగుడు విఫలయత్నం చేసిన ఘటన గురువారం రిమ్స్ ఆస్పత్రిలో చోటుచేసుకుంది. ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ పట్టణంలోని రవీంద్రనగర్కు చెందిన విజయలక్ష్మి బంధువులు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా కుమారుడితో కలిసి పరామర్శించేందుకు వెళ్లింది. మూడో అంతస్తులోకి వెళ్లి మెట్ల మార్గం ద్వారా కింది ఫ్లోర్కు వస్తున్న క్రమంలో ఓ దుండగుడు ఆమె మెడలోని పుస్తెలతాడును దొంగిలించేందుకు ప్రయత్నించాడు. సదరు మహిళతో పాటు ఆమె కుమారుడు అరవడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. గమనించిన సెక్యూరిటీ గార్డు ఆ వ్యక్తిని పట్టుకున్నారు. పోలీసులు విచారించగా ఇంద్రవెల్లి మండలంలోని ఏమైకుంట గ్రామానికి చెందిన ముండే శ్రీకాంత్గా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ వివరించారు. కాగా దుండగుడిని పట్టుకున్న రిమ్స్ సెక్యూరిటీ గార్డులు నరేశ్, అమీర్, చందు, హనుమాన్లు, అంకుష్లను డీఎస్పీ అభినందించారు.

## అన్నారంలో కుక్కల వీరంగం

**కోటపల్లి, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
మండలంలోని అన్నారం గ్రామంలో గురువారం పిచ్చి కుక్కలు వీరంగం సృష్టించాయి. ఒక ఉపాధ్యాయుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అన్నారంలో ఉదయం పాఠశాలకు వచ్చే విద్యార్థులపై పిచ్చికుక్కలు దాడి చేసేందుకు ప్రయత్నించాయి. వారిని కాపాడేందుకు ఉపాధ్యాయుడు చూడగా పిచ్చికుక్కలు ఉపాధ్యాయుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చినట్లు స్థానికులు తెలిపారు. గ్రామంలో పిచ్చికుక్కల దాడిలో చాలామంది గాయపడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## తాళం వేసిన ఇంటి
## తాళం పగులగొట్టి చోరీ

**భీమారం, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
ఇంటి తాళం పగులగొట్టి చోరీ చేసిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్వేత తెలిపిన వివరాల ప్రకారం.. ఐటీడీఏ కాలనీకి చెందిన రాంటెంకి రంజిత్ కుమార్ జనవరి 31న తన కుమారుడి అక్షరాభ్యాసం కోసం కుటుంబంతో కలిసి సిద్దిపేట జిల్లాలోని శనిగరం వెళ్లాడు. ఫిబ్రవరి 5న ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. బీరువా లాకర్ పగులగొట్టి రూ. 50 వేల నగదు, రూ.42 వేలు విలువ చేసే బంగారం ఎత్తుకెళ్లారు. సంఘటన స్థలాన్ని సీఐ వేణుచందర్ సందర్శించారు. కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.

## మద్యం తాగవద్దన్నందుకు
## ఒకరి బలవన్మరణం

**నిర్మల్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
మద్యం తాగొద్దని కుమారులు చెప్పడంతో కోపంతో చెరువులో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక కూరన్నపేట్ కాలనీకి చెందిన దాసరి భూమన్న (65) ఎక్కువగా మద్యం సేవించేవాడు. అతని ఇద్దరు కుమారులు మద్యం తాగడం బంద్ చేయాలని సూచించగా కోపంతో సోమవారం ఇంట్లో నుంచి ఎటో వెళ్లిపోయాడు. పెద్ద కుమారుడు రమణ ఫిర్యాదుతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. గురువారం బంగల్పేట్ చెరువులో మృతదేహం కన్పించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలా నికి చేరుకున్న ఎస్సై శ్రీకాంత్ మృతదేహం దా సరి భూమన్నదిగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

### వీడిన మమత హత్య కేసు మిస్టరీ

**మంచిర్యాల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
అక్రమ సంబంధం, జల్సా జీవితం ఓ మహిళ ప్రాణం తీసింది. భర్తను వదిలేసి, నాలుగేళ్ల బాబుతో కలిసి ఓ యువకుడితో సహజీవనం.. అతడి కుటుంబ సభ్యులకు కంటగింపుగా మారి, మహిళను అంతమొందించేందుకు దారితీసింది. మంచిర్యాల జిల్లాలో జరిగిన రూ.5 లక్షల సుపారీ హత్య, కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల శివారులోని కాలువ వద్ద దొరికిన మహిళ మృతదేహంతో బయటకు వచ్చింది. గురువారం చొప్పదండి సీఐ ప్రకాశ్ గౌడ్, ఎస్సై నరేందర్రెడ్డి నిందితుల వివరాలు వెల్లడించారు. భర్తను వదిలేసి.. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్కు చెందిన కలుమల్ల భాస్కర్ సింగరేణిలో ఉద్యోగి. అతడికి కాసిపేట గ్రామానికి చెందిన మేడ మమత(25)తో పరిచయం ఏర్పడింది. మమతకు భర్తతో మనస్పర్థలు రావడంతో అతడిని వదిలి నాలుగేళ్ల కుమారుడు ధృవతో కలిసి మంచిర్యాలలోని తిలక్నగర్లో ఉంటూ క్యాటరింగ్ పనులు చేసేది. భాస్కర్ జీతం డబ్బంతా మమతకు ఖర్చు చేస్తుండడం.. ఇంట్లో ఇవ్వకపోవడంతో భాస్కర్ కుటుంబ సభ్యులు ఆమెపై కక్ష పెంచుకున్నారు. ఆమెను అంతం చేయాలని భాస్కర్ అక్క అవివాహిత నర్మద తన స్నేహితుడు గుంపుల రఘుతో కలిసి పథకం పన్నింది. ఇందుకు నర్మద అక్క భర్త వెంకటేశ్, తండ్రి కలుమల్ల రాజలింగు సహకరించారు. మమతను చంపాలని నర్మద రఘును కోరింది. రఘు లక్సెట్టిపేటలోని సుభాష్నగర్కు చెందిన వెల్పుల



కళ్యాణ్కు సంప్రదించి మమత హత్యకు రూ.5లక్షలకు ఒప్పందం చేసుకున్నారు. దీంతో కళ్యాణ్ మమతను ఫోన్ చాటింగ్ ద్వారా ట్రాప్ చేశాడు. సుపారీలో భాగంగా అడ్వాన్స్ ఇచ్చిన రూ.60 వేలు ఖర్చు చేస్తూ మమతకు దగ్గరయ్యాడు. జనవరి 25న సెల్ఫ్ డ్రైవింగ్ కారు కిరాయి తీసుకొని మమతను, ఆమె కుమారుడిని మంచిర్యాలలో కారులో ఎక్కించుకున్నాడు. మమతను పదునైన కత్తితో పొడిచి, నైలాన్ తాడుతో గొంతు బిగించి హత్య చేశాడు. నర్మద, ఆమె కుటుంబ సభ్యులకు మృతదేహం చూపించి రూ.4 లక్షలు తీసుకొని అదే రోజు రాత్రి కారులో బయలుదేరాడు. గంగాధర మండలం కురిక్యాల రోడ్డు పక్కన మృతదేహాన్ని పడేసి బాబును తీసుకొని హైదరా బాద్ పారిపోయాడు.

**27న వెలుగులోకి..**
కురిక్యాల శివారులో గుర్తు తెలియని మహిళా మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మమత అక్క ఉమాదేవి ఆమెను గుర్తించింది. 25న సాయంత్రం కుమారుడిని తీసుకొని షాపునకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగిరాలేదని తెలిపింది. మమత కుమారుడు ధృవ జాడ తెలియకపోవడంతో కేసు మిస్టరీగా మారింది.

**సాంకేతిక పరిజ్ఞానంతో ..**
మంచిర్యాలలోని ఓ బార్ వద్ద మమత కారు ఎక్కినట్లు పోలీసులు సీసీ ఫుటేజీలో గుర్తించారు. కారు నంబర్ ఆధారంగా నిందితుడు కళ్యాణ్ను గుర్తుపట్టారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సెల్ఫోన్ సిగ్నల్ ఆధారంగా సీఐ ప్రకాశ్ గౌడ్ బృందం చెన్నై వెళ్లారు. అక్కడి పోలీసుల సహకారంతో ఓ హోటల్లో ఉన్న బాబును రక్షించారు. ప్రస్తుతం బాబును మమత అత్తామామకు అప్పగించారు. పోలీసులను చూసి పారిపో యిన కళ్యాణ్ను ట్రాక్చేసి మళ్లీ పట్టుకున్నారు. కాంట్రాక్ట్ మ ర్డర్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు కళ్యాణ్ తోపాటు, లక్సెట్టిపేట మండలం మిట్టపల్లికి చెందిన గుంపుల రఘు, నర్మద, జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేటకు చెందిన బంద వెంకటేశ్, కలుమల్ల రాజలింగును రిమాండ్కు తరలించారు. రూ.5 లక్షల సుపారీ హత్య కేసును చాకచక్యంగా ఛేదించిన ఎస్సై నరేందర్రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ జంపయ్య, శ్రీధర్, ఐటీ సెల్ కానిస్టేబుల్స్ ప్రదీప్, మహేందర్లను, పోలీసు సిబ్బంది సీఐ అభినందించారు.

### మూడోరోజుకు చేరిన
# అంతర్ జిల్లా కబడ్డీ పోటీలు



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరుగుతున్న 71వ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలు గురువారం మూడోరోజుకు చేరుకున్నాయి. వివిధ జిల్లాలకు చెందిన జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. మొత్తం 8 జట్లు క్వార్టర్ ఫైనల్కు చేరుకున్నాయి. శుక్రవారం సాయంత్రం క్వార్టర్ ఫైనల్లో విజేతగా నిలిచిన జట్లు సెమీస్లో ఆడనున్నాయి. సెమీస్లో గెలుపొందిన జట్లు అదేరోజు రాత్రి ఫైనల్ మ్యాచ్లో తలపడుతాయి.

**విజేత జట్లు ఇవే..**
గురువారం జరిగిన ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో నల్గొండ జట్టు హన్మకొండ జట్టుపై 43 -20 తేడాతో విజయం సాధించింది. గద్వాల్ జట్టు సంగా రెడ్డిపై 36 -26 తేడాతో, నాగర్ కర్నూల్ జట్టు యాదాద్రిభువనగిరిపై 43 -41 తేడాతో, వనపర్తి జట్టు కరీంనగర్పై 41 -29 తేడాతో, సూర్యాపేట జట్టు భద్రాద్రి కొత్తగూడెంపై 33 - 13 తేడాతో, నిజామాబాద్ జట్టు జనగాంపై 42 - 34 తే డాతో, రంగారెడ్డి జట్టు మేడ్చల్పై 40 -36 తేడాతో, హైదరాబాద్-2 జట్టు హైదరాబాద్ 1పై గెలుపొంది క్వార్టర్ ఫైనల్కు చేరుకున్నాయి. గెలు పొందిన జట్లు శుక్రవారం తలపడనున్నాయి.

### కోలిండియా క్యారమ్స్
# పోటీల్లో పతకాలు



**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
కోలిండియా క్యారమ్స్ పోటీల్లో సింగరేణి క్రీడాకారులు పలు పతకాలు సాధించారు. ఈ నెల 3 నుంచి 5 వరకు జార్ఖండ్ రాజధాని రాంచీలో కోలిండియా క్యారమ్స్ పోటీలు జరిగాయి. ఇందులో టీం చాంపియన్ సింగరేణి క్యారమ్స్ జట్టు నిలిచింది. ఆర్. సృజన్ రావు(జనరల్ మజ్దూర్, ఆర్కే 6,ఎస్సార్పీ), తాజోద్దీన్ (ఆఫీస్ అసిస్టెంట్, శ్రీరాంపూర్ ఓసీపీ), ఓ. మల్లేశ్ (జనరల్ మజ్దూర్, కైరిగూడ ఓసీపీ,బెల్లంపల్లి), బీ. శ్రీనివాస్ (హెచ్ఎం, కేటీకే 1,భూపాలపల్లి), వెంకటస్వామి (కేటీకే8, భూపాలపల్లి) లు టీం చాంపియన్షిప్ సాధించారు. సృజన్ రావు సింగిల్స్లో ప్రథమ స్థానం, డబుల్స్లో మల్లేశ్, శ్రీనివాస్లు ద్వితీయ స్థానం సాధించారు. కోలిండియా పోటీల్లో పతకాలు సాధించి సింగరేణి ఖ్యాతిచాటినందుకు క్రీడాకారులను అధికారులు, క్రీడాకారులు అభినందించారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**మందమర్రి, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని ఓ హోటల్ యజమాని 4 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నందుకు ఆ యజమానిని ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు. ఒక్క సీసీ కెమెరా 100 కన్నులతో సమానం అని పేర్కొన్నారు. ప్రతి దుకాణదారుడు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.



# కొత్తవరిపేట శివారులో పెద్దపులి



**కాసిపేట, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కొత్తవరిపేట శివారులో పెద్దపులి అడవి పందిపై దాడి చేసి హతమార్చినట్లు అటవీశాఖ అధికారులు నిర్ధారించారు. గ్రామశివారులోని ఆజ్మీర రాజు పత్తి చేనులో అడవిపంది కళేబరం ఉండటంతో సమాచారం ఇవ్వగా ఫారెస్టు డెప్యూటీ రేంజ్ అధికారి ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించి సమీపంలో గురువారం పెద్దపులి పాదముద్రలు గుర్తించారు. గ్రామస్తులు తెల్లవారుజామున పులి గాండ్రింపులు విన్పించినట్లు తెలుపగా గ్రామస్తులకు రక్షణపై అవగాహన కల్పించారు. వ్యవసాయ పొలాలు, చేనులోకి ఒంటరిగా వెళ్లొద్దని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి ఉచ్చులు, విద్యుత్ వైర్లు అమర్చవద్దని సూచించారు.

**వీడియో వాస్తవం కాదు..**
గురువారం వాట్సాప్ చక్కర్లు కొట్టిన వీడియో వాస్తవం కాదని, ఆధారాలు దొరకలేదని డెప్యూటీ రేంజ్ అధికారి ప్రవీణ్ నాయక్ తెలిపారు. కాసిపేట గనిలో విధులు నిర్వహించే దేవేందర్ రెడ్డి అనే కార్మికుడు బుధవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా గోండుగూడ సమీపంలో కారుకు పెద్దపులి అడ్డు వచ్చిందని, కుక్కను వేటాడిందని చెబుతూ వీడియో విడుదల చేశాడు. కాగా గురువారం అతడు చెబుతున్న ప్రాంతానికి రెండు కిలోమీటర్ల పరిధిలో అటవీశాఖ ఆధ్వర్యంలో పరిశీలించగా ఎటువంటి ఆధారాలు, పాదముద్రలు లభ్యం కాలేదని డెప్యూటీ రేంజ్ అధికారి ప్రవీణ్ నాయక్ అన్నారు. పెద్దపులి సంచారం ఆ ప్రాంతంలో లేదని నిర్ధారించారు.

# దంచికొడుతున్న ఎండలు



- ఎండలు షురూ.. ■ పగలు ఎండ.. రాత్రి చలి..
- ఆదిలాబాద్ జిల్లాలో 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు
- 40 డిగ్రీల సెల్సియస్‌కు చేరువలో పగటి ఉష్ణోగ్రతలు
- ఫిబ్రవరిలోనే మొదలైన వేడి, ఉక్కపోత
- గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు పెరగడంతో చలి తగ్గుముఖం
- రానున్న రోజుల్లో మరింత ప్రభావం చూపనున్న భానుడు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో ఎండలు మొదలయ్యాయి. మొన్నటి వరకు చల్లి తీవ్రతతో వణికిపోయిన జిల్లా రెండు మూడు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు. వారం క్రితం వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు 28 నుంచి 30 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల నుంచి 10 డిగ్రీలు నమోదైంది. అయితే గత రెండు రోజుల నుంచి 37 డిగ్రీలు నమోదవుతోంది. బుధవారం 37.03 గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా కనిష్టంగా 16.07 డిగ్రీలు నమోదైంది. ఫిబ్రవరి మొదటి వారంలోనే ఎండలు ఈ స్థాయిలో ఉన్నాయంటే వేసవిలో ఈసారి మరింత అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. మార్చి, ఎప్రిల్ నెలల్లో 45 డిగ్రీలకు చేరువయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు. శివరాత్రి రాకముందే దాదాపు చలి తీవ్రత పూర్తిగా తగ్గింది. వేసవికి ముందే పగటిపూట వేడి అధికంగా ఉంటుంది. భానుడి ప్రతాపం ఇప్పుడే మొదలు కావడంతో రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా ఎండలు అధికంగా ఉండటంతో మధ్యాహ్నం పూట జనాలు జాగ్రత్తలు తీసుకుంటూ బయట తిరుగుతున్నారు. అప్పుడే పలు ప్రాంతాల్లో కొబ్బరిబొండాలు, కీరదోసకాయలు, పళ్ల రసాలు విక్రయించే దుకాణాలు వెలిశాయి. కంది, మిర్చి కోతకు వెళ్లే వ్యవసాయ కూలీలు ఎండ వేడికి ఇబ్బంది పడుతున్నారు.

**40 డిగ్రీలకు చేరువలో..**

గడిచిన పది రోజుల్లోనే వాతావరణంలో తీవ్రమార్పులు చోటుచేసుకున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు పది డిగ్రీలకు పడిపోవడంతో జనవరి నెలంతా ప్రజలు చలికి గజగజ వణికిపోయారు. స్వెటర్లు, మంకీ క్యాపులు పెట్టుకుని కనిపించారు. గిరిజన ప్రాంతాల్లో చలిమంటలతో ఉపశమనం పొందారు. ఫిబ్రవరి ప్రారంభం నుంచి పరిస్థితి మారిపోయింది. కనిష్ట, గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. వేసవి ప్రారంభానికి ముందే భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు. గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్కు చేరువయ్యాయి. ఇక కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా 20 డిగ్రీలు దాటుతుండటంతో చలి ప్రభావం ఏమాత్రం ఉండటం లేదు. పగలు వేడి, ఉక్కపోతతో పొడి వాతావరణం నమోదవుతుంది. బుధవారం జిల్లాలో 37.5 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది.

**గతేడాది కంటే అధికం...**

గతేడాది మార్చి నుంచి ఎండల తీవ్రత ప్రారంభమైంది. ఇదే సమయానికి 34.0 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది మాత్రం 3.5 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రత ఉంది. ఎండలు ఇదే విధంగా పెరుగుతూ పోతే మార్చి నాటికే 40 డిగ్రీలు దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు భావిస్తున్నారు. 2024 వేసవిలో అత్యధికంగా 48.0 డిగ్రీల వరకు గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇక జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే ఈసారి అధిక వర్షాలు కురిసినప్పటికీ ఎండల తీవ్రతతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. డిసెంబర్‌లో 6 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉండగా జనవరిలో 7 మీటర్ల లోతుకు పడిపోయాయి. భూగర్భ జలాలు అడుగంటుతుండడంతో వచ్చే మూడు నెలలు నీటి సమస్య మరింత తీవ్ర మయ్యే అవకాశం ఉందని భూగర్భ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

---

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



**తలమడుగు, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి అన్నారు. తలమడుగు, తాంసి మండలాల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పొన్నారి, ఖోడద్, హస్నాపూర్, సుంకిడి గ్రామాల్లోని మూలమలుపులను ఆర్అండ్ డీఈ రమేశ్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి డీఈతో చర్చించారు. ఆయా గ్రామాల్లో ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మూలమలుపు వద్ద ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఖోడద్ గ్రామంలో రోడ్డుకు ఆనుకుని ఉన్న ఆక్రమణలు తొలగించేలా చూస్తామన్నారు.

## నులి పురుగుల నివారణకు కృషి చేయాలి

**నిర్మల్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

నులి పురుగుల నివారణకు కృషి చేయాలని డీఈవో పీ రామారావు సూచించారు. గురువారం తన కార్యాలయంలో విద్యాసంస్థల యాజమాన్యాలు, ఎంఈవోలతో సమావేశమై మాట్లాడారు. ఈనెల 10న 19 ఏళ్లలోపు విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని సూచించారు. డిప్యూ టీ డీఎంహెచ్ వో శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సరిపడా మాత్రలు ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు అందజేస్తారని తెలిపారు. 10 వ తేదీన హాజరుకాని వారికి ఇదే నెల 17నతప్పనిసరిగా మాత్రలు వేయించాలని సూ చించారు. జిల్లా మాస్ మీడియా అధికారి రవీందర్, జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ పద్మ, విద్యాశాఖ జిల్లా సమన్వయకర్తలు రాజేశ్వర్, నర్సయ్య, ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

## పోషకాహారంపై అవగాహన అవసరం



**కెరమెరి, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

పోషకాహారంపై ప్రతిఒక్క రూ అవగాహన కలిగి ఉండాలని యూనిసెఫ్ ప్రతినిధి సుబ్బారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం 'పిల్లల్లో పోషణ్ లోపం తగ్గించడం.. నివారించడం' అనే అంశంపై మండల సమాఖ్య వీవోఏలు, పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు శిక్షణ అందించారు. ఆయన మాట్లాడుతూ మహిళ గర్భం దాల్చిన సమయం నుంచి వెయ్యి రోజుల వరకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలకు పోషకాహారం గురించి అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ఐకేపీ, ఎంఎస్, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు సమష్టిగా పనిచేయాలని సూచించారు. అనంతరం ట్రైనర్లు విఠల్, ప్రదీప్ శిక్షణ అందించారు. కార్యక్రమంలో హెచార్ ఏపీఎం శ్రీనివాస్, ఏపీఎం జగదీశ్వర్, స్రవంతి పాల్గొన్నారు.

## సర్వే పారదర్శకంగా చేపట్టాలి

**ముథోల్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో బీసీ జనాభాను తక్కువ చేసి చూపిందని, సర్వే పారదర్శకంగా చేపట్టాలని బీసీ, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో కోమల్రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేలో ఓసీ జనాభా ఎక్కువ చూపి బీసీలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ పోశెట్టి, బీజేపీ నాయకులు తాలోడ్ శ్రీనివాస్, మల్లేశ్వర్, రావుల పోశెట్టి, జయశంకర్ సొసైటీ నాయకుల శ్రీనివాస్, లింగోజీ, గాలి రాజు, ప్రవీణ్ తదితరులున్నారు. దేశ జనగణనలో కుల గణన చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కోరారు. బీసీల సమస్యలు పరిష్కరించాలని



బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీల కు 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు చేయాలని కోరారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, బీసీ సంక్షేమ అభివృద్ధి కోసం బడ్జెట్లో రూ.2లక్షల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.



## ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

**దిలావర్‌పూర్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కాల్వపరిసర అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలోని కోనేటి పరిసరాల్లో ధ్యాన హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు గురువారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విగ్రహ, ధ్యాన కేంద్రదాత ఆయిండ్ల చంద్రమోహన్రెడ్డి దంపతులు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు మహాగణపతి పూజ, యజ్ఞహోమాది కార్యక్రమాలు నిర్వహించారు. ధ్యాన ఆంజనేయ స్వామివారి ప్రాణప్రతిష్ఠ ప్రాంగణంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాజేశ్ మీనన్, అదనపు డీఎస్సీ ఉపేంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఇంటర్మీడియెట్ ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. కాగజ్నగర్లోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని గురువారం డీఐఈవో కళ్యాణి తనిఖీ చేశారు. ప్ర యోగాల తీరును పరిశీలించారు. ఉదయం నిర్వహించిన ప్రాక్టికల్స్కు జనరల్ విభాగంలో 482 మందికి 452 మంది హాజరయ్యారు. 30 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 11 మందికి 9 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు జనరల్ విభాగంలో 352 మందికి 333 మంది హాజరు కాగా, ఒకేషనల్ విభాగంలో 200 మంది 195 మంది హాజరయ్యారు.

## లక్ష్య సాధనకు సమన్వయంతో పని చేయాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

యాసంగి సీజన్‌లో కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్య సాధనకు సంబంధిత అధికారులు సమన్వయంతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి భారత ఆహార సంస్థ జనరల్ మేనేజర్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సంచాలకులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లా అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2024- 25 యాసంగి సీజన్లో సీఎంఆర్ లక్ష్య సాధనకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, వరి ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ట్యాగింగ్ కలిగిన రైస్ మిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా తరలించాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్సుకు అదనపు కలెక్టర్(రెవెన్యూ) డేవిడ్ హాజరయ్యారు.

# రెండు సినిమాలతోనే.. యమ క్రేజీ



ప్రస్తుతం ఈ క్రేజీ హీరోయిన్ పేరు టాలీవుడ్‌లో బాగా వినిపిస్తోంది. అలాగని ఈ ముద్దుగుమ్మ పెద్దగా సినిమాల్లో నటించలేదు. ఇప్పటివరకు కేవలం రెండంటే రెండు సినిమాల్లో హీరోయిన్ గా యాక్ట్ చేసింది. అందులో ఒకటి యావరేజ్ కాగా మరొకటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మూవీ. దీంతో ఈ అమ్మడికి సినిమా అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మరో తెలుగు సినిమాలో ఈ అందాల తారకు అవకాశం దక్కించి. క సినిమాతో బ్లాక్ బస్టర్ కొట్టిన కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం కే ర్యాంప్ లో ఈ ముద్దుగుమ్మకు కథానాయికగా అవకాశం లభించింది. దీంతో ఈ బ్యూటీ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకుంటోన్న ఆమె మరెవరో కాదు యుక్తి తరేజా. నాగ శౌర్య నటించిన రంగబలి మూవీతో తెలుగు సినిమాకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ మార్కో సినిమాతో పాన్ ఇండియా ఫేమస్ అయ్యింది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఇప్పుడు కిరణ్ అబ్బవరం సినిమాలోనూ కథానాయికగా అవకాశం దక్కించుకుంది. దీంతో పాటు ఓ కన్నడ సినిమాలోనూ ఈ ముద్దుగుమ్మకు హీరోయిన్ గా ఛాన్స్ దొరికింది. హరియాణాలోని ఓ మధ్య తరగతి కుటుంబంలో పుట్టింది యుక్తి తరేజా. చిన్న వయసులోనే మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. 2017లో ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ అందాల పోటీల్లో విజేతగా నిలిచింది. డిగ్రీ ఆఖరి సంవత్సరంలో ఎమ్ టీవీ సూపర్ మోడల్ కాంటెస్ట్ లో పాల్గొనే అవకాశం దక్కించుకుంది యుక్తి. ఎలాగైనా ఈ ప్రతిష్ఠాత్మక టైటిల్ గెలవాలనుకున్న ఈ ముద్దుగుమ్మ డిగ్రీ పరీక్షలు ఎగ్గొట్టి కాంపిటీషన్ లో పాల్గొంది. విజేతగా నిలవకపోయినా నాలుగో స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమాల్లోకి రాక ముందు పలు టీవీషోస్, రియాలిటీ షోస్, మ్యూజిక్ వీడియోల్లో నటించింది యుక్తి తరేజా. ఆ తర్వాత రంగబలి తో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. మార్కో సినిమాతో పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు తెచ్చుకుంది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మకు ఓ రేంజ్ లో ఫాలోయింగ్ ఉంది. తను షేర్ చేసే గ్లామర్ ఫొటోస్, వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తుంటుంది.



### యంగ్ హీరోయిన్‌కు
# వార్నింగ్ ఇచ్చిన జాన్వీ కపూర్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హిందీలో పలు చిత్రాల్లో నటించినప్పటికీ పెద్దగా ఫేమ్ తెచ్చుకోలేకపోయింది. ఇక గత ఏడాది జాన్వీ కపూర్, ఎన్టీఆర్ 'దేవర' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. ఆ తర్వాత వరుస చిత్రాల్లో అవకాశాలు అందుకుంటూ ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది. ప్రస్తుతం జాన్వీ, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన ఆర్సీ-16లో నటిస్తుంది. అలాగే హిందీలో 'పరం సుందరి' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే రొమాంటిక్ కామెడీ సినిమాగా రాబోతుండగా.. ఇందులో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటిస్తున్నారు. ఓ వైపు స్టార్ హీరోల చిత్రాల్లో నటిస్తూనే మరోవైపు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటూ వరుస పోస్టులు పెడుతూ ఫాలోవర్స్‌ను పెంచుకుంటోంది. ఇదిలా ఉంటే.. తాజాగా, జాన్వీ కపూర్ చెల్లి ఖుషీ కపూర్‌పై ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. ఆమె నటించిన 'లవ్‌యాపా' ఫిబ్రవరి 7న థియేటర్స్‌లోకి రాబోతుంది. దీంతో ఖుషీకి విషెస్ చెప్తూనే జాన్వీ రిక్వెస్టింగ్ పోస్ట్ పెట్టింది. "ఎంత కష్టమైనప్పటికీ నీకు నచ్చిన దాన్ని చాలా నిజాయితీగా, శ్రద్ధగా చేస్తుంన్నందుకు నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది. వినోదం, హాస్యంతో పాటు ఎమోషనల్ సన్నివేశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం రేపటి నుంచి అన్ని థియేటర్స్‌లో సందడి చేస్తుంది. నేను ఈ సినిమా చూసి కచ్చితంగా భావోద్వేగానికి గురవుతాను. ఎందుకంటే ఎమోషనల్ సీన్స్‌లలో నా ఖుషీ ఏడవడం బిగ్‌స్క్రీన్‌పై చూపినప్పుడు నేను తగ్గుకోలేను. ఖుషీ దయచేసి నీ సినిమా రిలీజ్ అయినప్పుడు నువ్వు నా ఫొటో ఉన్న టీ షర్ట్ ధరించాల్సిందే" అని స్వీట్ వార్నింగ్ ఇచ్చింది. అలాగే 'లవ్‌యాపా' అని ఉన్న టీషర్ట్ ధరించిన ఫొటోలను షేర్ చేసింది. కాగా, ఖుషీ కపూర్, జునైద్ ఖాన్ జంటగా నటించిన లేటెస్ట్ మూవీ 'లవ్ యాపా'. ఈ రొమాంటిక్ సినిమాకు చందన్ దర్శకత్వం వహించారు. అయితే ఇందులో షాహిద్ కపూర్, రాధికా కీలక పాత్రల్లో నటించారు. దీనిని కరణ్ జోహార్ నిర్మించారు.

### పెళ్లి పీటలెక్కనున్న
# పార్వతి నాయర్

మలయాళ ప్రముఖ హీరోయిన్ పార్వతి నాయర్ త్వరలోనే పెళ్లిపీటలెక్కనుంది. ఓ వ్యాపార వేత్తతో కలిసి ఆమె ఏడడుగులు నడవనుంది. చెన్నైకి చెందిన వ్యాపారవేత్త ఆశ్రిత్ అశోక్ తో ప్రేమలో ఉన్న ఆమె త్వరలోనే ఏడడుగులు వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అంతేకాదు తమ నిశ్చితార్థం జరిగినట్లు సోషల్ మీడియాలో ఫొటోలను కూడా షేర్ చేసింది. దీంతో కొద్ది క్షణాల్లోనే ఈ ఫొటోలు వైరల్ గా మారాయి. కుటుంబ సభ్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు పార్వతి నాయర్– అశోక్ లకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. 'మైసూర్ శాండల్' సోప్ బ్రాండ్ అంబాసిడర్‌గా పార్వతి నాయర్ పేరు మార్మోగిపోయింది. ఇప్పటి వరకు సుమారు 30కి పైగా చిత్రాల్లో నటించిందీ అందాల తార. తెలుగులో న్యాచురల్ స్టార్ నాని నటించిన జెండాపై కపిరాజు సినిమాలో పార్వతి నాయర్ పాత్రలో మెప్పించింది. గతేడాది విజయ్ నటించిన ది గోట్ చిత్రంలోనూ ఓ కీలక పాత్రలో మెరిసిందీ అందాల తార.



# ఫిబ్రవరి 6న తెలుగు సినిమా దినోత్సవం




ఏటా పండుగలా నిర్వహించాలని ఛాంబర్ నిర్ణయం తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 6వ తేదీని తెలుగు సినిమా దినోత్సవంగా సెలబ్రేట్ చేయాలని, అలాగే ఛాంబర్ తరఫున ఉత్తమ ప్రదర్శన కనబరిచిన చిత్రాలు, నటీనటులకు అవార్డులు, పద్మ ఇంకా ఇతర అవార్డులు పొందిన వారందరినీ సన్మానించాలనేలా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. 'భక్త ప్రహ్లాద' విడుదలైన ఫిబ్రవరి 6ను తెలుగు సినిమా పుట్టిన రోజుగా ఇకపై గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయనున్నట్లుగా తెలుపుతూ.. ఆ రోజున ప్రతి నటీనటుడి ఇంటిపైన, అలాగే రాష్ట్రంలోని థియేటర్లపైనా జెండా ఎగురవేయాలని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ పేర్కొంది. ఈ మేరకు తెలుగు సినిమా పుట్టినరోజుకు సంబంధించిన జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ సినీ రచయిత పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించినట్లు ఫిల్మ్ ఛాంబర్ తెలిపింది. గురువారం తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రముఖులు పాల్గొని.. ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ఈ ఏడాది సింపుల్‌గా ప్రారంభించి, ప్రతి ఏడాది ఘనంగా చేయదలిచాము. తెలుగు సినిమా పుట్టుకను రాబోయే తరాలకు కూడా గుర్తుండేలా చేయాలన్నదే మా ప్రయత్నం. తెలుగు సినిమా చరిత్ర రాబోయే తరాలకు తెలియాలనే తెలుగు సినిమా దినోత్సవం జరపుతున్నాము. వచ్చే ఏడాది నుంచి గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయటంతో పాటు.. ఆ ఏడాది ప్రతిభావంతులకు, పద్మ అవార్డ్ గ్రహీతలను సన్మానించే పరిశీలన చేస్తున్నాము. గద్దర్ అవార్డ్స్‌పై తెలంగాణ ప్రభుత్వం ప్రొ యాక్టివ్‌గా ఉంది.. 'భక్త ప్రహ్లాద' విడుదలైన ఫిబ్రవరి 6 తెలుగు సినిమా పుట్టిన రోజు. తమిళ వాళ్లు మాది అని చెప్పుకునే 'కాళిదాసు' మన తెలుగు సినిమానే. హిందీ తొలి సినిమా 'ఆలం ఆరా', తెలుగు వారి 'భక్త ప్రహ్లాద', తమిళ వారి 'కాళిదాసు' ఇలా అన్నీ సినిమాల్లో ఎల్ వి ప్రసాద్ యాక్ట్ చేశారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ ఇండస్ట్రీకి రెండు కళ్లలా తెలుగు సినిమా పరిశ్రమలో చరిత్ర సృష్టించారు. సినిమా వారంతా గర్వపడే రోజు ఇదని పేర్కొన్నారు.
ఫిబ్రవరి 6ను ప్రతి ఏడాది తెలుగు సినిమా దినోత్సవంగా గ్రాండ్‌గా జరపనున్నాం. 1973లో నన్ను అట్లూరి పూర్ణచంద్రరావు పరిచయం చేశారు. వారు సినిమా రిప్రజంటేటివ్‌గా కెరీర్ ప్రారంభించి నిర్మాతగా మారి ఎన్నో గొప్ప సినిమాలు చేశారు.

# ఎల్లమ్మకు సర్వం సిద్ధం



బలగం సినిమాతో దర్శకుడిగా మారి తొలి ప్రయత్నంలోనే సూపర్ హిట్ కొట్టి బలగం వేణుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2023 లో విడుదలైన ఈ సినిమా ప్రశంసలతో పాటు కాసుల వర్షం కురిపించింది . వేణు ఈ చిత్రానికి గాను జాతీయ అవార్డు సైతం అందుకున్నాడు. ఇదిలా ఉండగా ఈ సినిమా రిలీజ్ అయి చాలా కాలం అవుతున్నా కూడా మరో సినిమాను పట్టాలెక్కించలేదు ఈ దర్శకుడు. బలగం సినిమాను నిర్మించిన దిల్ రాజు బ్యానర్ లోనే తన రెండవ సినిమా చేయాల్సి ఉంది.అయితే ఈ కథ అందరి చుట్టూ తిరిగి ఫైనల్ గా యంగ్ హీరో నితిన్ దగ్గరకు వచ్చి చేరింది. పలు మార్పులతో మొత్తానికి ఈ సినిమా అక్కడ ఓకే అయింది. ఈ కథకు నిర్మాత దిల్ రాజు ఇప్పటికే యల్లమ్మ అనే టైటిల్ ను రిజిస్టర్ చేసి ఉంచారు. ప్రస్తుతం నితిన్ చేస్తున్నరాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలు చివరి దశ షూట్ లో ఉన్నాయి. ఇక ఇప్పుడు వేణు దర్శకత్వంలో ఎల్లమ్మ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నాడు నితిన్. కాగా ఈ సినిమాను ఫిబ్రవరి ఎండిరగ్ లేదా మార్చ్ లో ముహూర్తం పూజ ఉండనుందట. ఏప్రిల్ లేదా మే నుండి షూటింగ్ మొదలు కానుంది. నితిన్ ను సరికొత్తగా చూపించేందుకు కొత్త మెకోవర్ ట్రై చేస్తున్నాడు దర్శకుడు వేణు యెల్దండి. దాదాపు రెండేళ్లుగా ఈ కథ మీద కసరత్తులు చేస్తున్న వేణు ఈ సినిమాతో నితిన్ కు ఎంత పెద్ద హిట్ ఇస్తాడో చూడాలి.



# ఇటుక బట్టీ.. కొల్లగొట్టె..!

## నిబంధనలు పక్కనబెట్టి యథేచ్ఛగా అక్రమ వ్యాపారం

నిఘా





- జిల్లాలో మాఫియాను తలపిస్తున్న ఇటుక దందా
- బొందల గడ్డలుగా మారుతున్న వ్యవసాయ భూములు
- నిబంధనలకు విరుద్ధంగా పంట పొలాల్లో బట్టీల నిర్వహణ
- దుర్వినియోగమవుతున్న ఉచిత విద్యుత్
- అమయాక కార్మికుల శ్రమ దోపిడీ ■ బట్టీల్లో మగ్గుతున్న బ్యాలం
- ఫిర్యాదులు వస్తున్నా.. పట్టించుకోని అధికార యంత్రాంగం



**ముథోల్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గంలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొందరు అక్రమార్కులు సాగు భూముల్లో యథేచ్ఛగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తు కొల్లగొట్టేస్తున్నారు. అన్నదాతల అమాయకత్వం, ఆర్థిక ఇబ్బందులను ఆసరగా చేసుకొని విలువైన సాగు భూములను ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో ఇటుక బట్టీల దందా మాఫీయాను తలపిస్తోంది. నిర్ణీత ధర అంటూ ఏమీ లేక పోవడంతో అడ్డగోలుగా అమ్మేస్తున్నారు. లైట్‌వెట్ ఇటుక పేరుతో ఒక్కో ఇటుకను రూ. 12 నుంచి రూ. 15 వరకు విక్రయించడంతో మధ్య తరగతి, సామాన్య ప్రజలు ఇంళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు జంకుతున్నారు. పెట్టుబడికి మూడింతల లాభాలు గడిస్తున్నా వ్యాపారులు ఎలాంటి పన్నులు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల్లో గృహ నిర్మాణం పనులు ఊపందుకోవడంతో ఇటుక బట్టీల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. బట్టీల ఏర్పాటు పై ఎలాంటి నియంత్రణ లేక పోవడంతో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ప్రధానంగా ముథోల్ మండలంలోని తరోడ, చించాల, సరస్వతి నగర్, ముద్గల్, పిప్పిరి గ్రామాల్లో ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్న అధికారులు మామూలుగానే తీసుకుంటున్నారు. ఇటుకబట్టీలను ఏర్పాటు చేసి దందా కొనసాగిస్తున్నా ఇప్పటి వరకు ఏ ఒక్కదానికి అధికారిక అనుమతులు మాత్రం లేవని అధికారులు పేర్కొంటున్నారు. అలాగే ఇవి వెదజల్లే కాలుష్యం, బూడిద దూళీ దుమ్ముతో బట్టీల సమీపంలో ఉన్న పంట దిగుబడులపై ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా బైంసా-బాసర రహదారిపై ఇటుక బట్టిలతో వస్తున్న పొగతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాలు జరుగుతేనే తప్ప పట్టించుకునే నాథుడు కరువయ్యారని వానచోదకులు వాపోతున్నారు. ఇటీవల ఇటుకల ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు.. ఇందులో పని చేస్తున్న అనేక మంది కార్మికులతో పాటు బాల కార్మికులు గాయపడ్డ సంఘటనలు చాలా ఉన్నాయి..

### నిబంధనలకు విరుద్ధంగా..

ఇటుక బట్టీలను ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ, మైనింగ్ అధికారుల అనుమతులు తప్పని సరిగా తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసే బట్టీలకు పంచాయతీ తీర్మానం కూడా తప్పని సరిగా ఉండాలి. కాలుష్య నియంత్రణ అధికారి అనుమతులు కూడా తీసుకోవాలి. అయితే ఇవేమీ పట్టించుకోకుండానే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించవచ్చనే ఉద్దేశంతో పోటీ పడి మరి కొందరు వ్యాపారులు ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్నారు. మారుమూల ప్రాంతంలోను నిబంధనలకు విరుద్ధంగా ఇటుకబట్టీలకు నిప్పంటించడంతో వన్య ప్రాణులకు ముప్పు పొంచి ఉంది. ముథోల్ మండలంలోని తరోడ, చించాల, సరస్వతి నగర్, ముద్గల్, పిప్పిరి గ్రామాల్లోని అటవీ ప్రాంతం నుంచి యథేచ్ఛగా కలపను తరలించి ఇటుక బట్టీలను కాల్చుతున్న అధికారులకు పట్టింపే లేకుండా పోయిందన్న విమర్శలు వస్తున్నాయి. విలువైన అటవి సంపదను ఇటుక బట్టీలకు తరలిస్తూ బూడిద చేసేస్తున్నారు. అటవీ ప్రాంతం, చెరువులు, కాల్వలకు సమీపంలో బట్టీలను ఏర్పాటు చేస్తూ విలువైన వనరులను కొల్లగొట్టేస్తున్నారు. ఇటుకల తయారీకి అనువైన మట్టిని ఇష్టారాజ్యంగా తవ్వేస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయాల్టిని ఎగవేస్తూ రూ.లక్షల్లో ఆదాయాన్ని వెనుకేసుకుంటున్నారు.

### అధికారుల కనుసన్నల్లోనే..

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునేందుకు నిరంతరంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తుంది. కానీ కొందరు ఇటుక బట్టీల వ్యాపారులు అధికారుల కనుసన్నల్లోనే యథేచ్ఛగా ఉచిత విద్యుత్‌ను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇటుక బట్టీల వ్యాపారం చేసే యజమానులు విద్యుత్‌శాఖ నుంచి ప్రత్యేక అ నుమతులు పొందిన తర్వాతనే విద్యుత్‌ను వాడుకోవాల్సి ఉంటుంది. అలా కాకుండా స్థానికంగా విధులు నిర్వహించే విద్యుత్ శాఖ సిబ్బందికి మాముళ్లతో ఎర వేస్తూ ఉచిత విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. దీంతో విద్యుత్ శాఖ కూడా లక్షల రూపాయల ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుంది. క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో అక్రమ విద్యుత్ వాడకానికి అడ్డూఅదుపే లేకుండా పోతుందన్న విమర్శలున్నాయి. కొంత మంది రైతులు ఇటుక బట్టీల యజమానులకు సాగుభూములను లీజుకు ఇవ్వడంతో పాటు వ్యవసాయ మోటార్ల నుంచే ఇటుక బట్టీలకు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. వలస కూలీలతో నిబంధనలకు విరుద్ధంగా వెట్టిచాకిరీ చేయిస్తున్నా కార్మిక శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. కొన్ని చోట్ల బాల కార్మికులు కూడా ఇటుక బట్టీలలో కార్మికులుగా మారి పని చేస్తున్నారు. ఇటుక బట్టిల వ్యాపారులు మైనింగ్ శాఖ అనుమతులు తీసుకుంటే ప్రభుత్వానికి లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉంది. కానీ కొంత మంది మైనింగ్ అధికారులకు ఒక్కో బట్టి యజమాని ప్రతి నెల రూ. 2వేల నుంచి రూ. 5వేల వరకు అధికారులకు ముట్టుచెప్తున్నట్లు సమాచారం.









# కాంగ్రెస్ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

■ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క
■ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**నేరడిగొండ, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. గురువారం గాంధీ భవన్‌లో బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో బీజేపీ జిల్లా నాయకుడు, బోథ్ ఏఎంసీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణసింగ్‌తో పాటు జిల్లా నాయకులు రాథోడ్ కమల్ సింగ్, కేవల్ సింగ్, కైలాష్, బీఆర్ఎస్ మండల మైనార్టీ నాయకులు మునీర్ అహ్మద్, అఖ్తర్ పాషా, గౌస్‌లతో పాటు ఆయా పార్టీలకు చెందిన పలువురికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సూచించారు. పాత, కొత్త నాయకులు కలిసి పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల అభివృద్ధికి తోడ్పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మంత్రి సూచించారు. కులగణన అనేది వివిధ వర్గాల అభివృద్ధికి ఎంతగానో దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, పార్లమెంట్ ఇన్చార్జి సత్తు మల్లేశ్, బోథ్ ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఉపాధ్యక్షుడు ఆడె వసంతరావు, ఎస్టీసెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ జలైజాకు, నాయకులు ఏలేటి రాజశేఖర్రెడ్డి, ఆడె జనార్దన్, రాథోడ్ సుభాష్, చట్ల ఉమేష్, గాజుల పోతన్న, సద్దాం, అజీమ్, రవి, పాలశంకర్, సంజీవ్ కుమార్, ఎరడ్ల చంద్రశేఖర్, జాదవ్ కపిల్దేవ్, తదితరులు పాల్గొన్నారు.






## టీబీ నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి

### డీఎంహెచ్‌ఓ రాథోడ్ నరేందర్

**ఇచ్చోడ, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
టీబీ నిర్మూలనే లక్ష్యంగా వైద్యసిబ్బంది పనిచేయాలని డీఎంహెచ్ఓ రాథోడ్ నరేందర్ అన్నారు. గురువారం నర్సాపూర్ పీహెచ్‌సీ పరిధిలోని కేశవపట్నం సబ్‌సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ నిర్మూలనకు ప్రత్యేకంగా వందరోజుల క్యాంపెనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో టీబీ లక్షణలు ఉన్న వారిని గుర్తించి వారికి తెమడ పరీక్షలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వ్యాధి నిర్ధారణ తర్వాత ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. వ్యాధి పూర్తిగా నయమవుతుందని, దీనిపై అపోహలు వద్దన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి హిమబింధు, హెల్త్ ఎడ్యుకేటర్ గణేశ్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## వీఏవోలకు మెమోలు ఇవ్వడం సరికాదు

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
సమావేశానికి రాలేదని ఆసిఫాబాద్ మండల సమైఖ్య ద్వారా వీవోఏలకు మెమోలు ఇవ్వడం సరికాదని, వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో డీఆర్డీవో దత్తారావుకు గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడు తూ వీవోఏలు సీసీల అనుమతి తీసుకున్నా మెమోలు జారీ చేయడం బాధాకరమన్నారు. ఉద్యోగ భద్రత లేకున్నా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న వారిని వేధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అక్రమంగా సీసీ విధులు నిర్వర్తిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీధర్, స్వామి, మహేశ్, రమ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**కడెం, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దిల్దార్ నగర్, ఎలగడప, సారంగపూర్ సమీపంలోని పురాతన శ్రీఅక్కకొండ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 8నుంచి 14 వరకు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలకు రావాలని గురువారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ అభిలాష అభినవ్‌కు, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు, ఖానాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్‌కు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, జగ్గారావు, శ్రీనివాస్, రాజిరెడ్డి తదితరులున్నారు.

## సహాయంలో 'ముందున్న భరోసా కేంద్రాలు



**మంచిర్యాల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
మహిళలకు సహాయం అందించడంలో భరోసా కేంద్రాలు ముందున్నాయని మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ అన్నారు. పట్టణంలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా భరోసా కేంద్రం వద్ద సిబ్బందితో కలిసి గురువారం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికలకు భరోసా కేంద్రాలు అండగా నిలుస్తున్నాయని అన్నారు. బాధిత మహిళలకు కౌన్సెలింగ్, వైద్యం, న్యాయ సహాయం అందించడంలో భరోసా కేంద్రం ముందుందని తెలిపారు. కొందరు ఫిర్యాదుకు వెనుకంజ వేస్తున్నారని, వారికి ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. భరోసా కేంద్రంలో 17 కేసులు వచ్చాయని, అందులో 13 పోక్సో, 4 . అత్యాచారం కేసులు ఉన్నాయని, 57 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీ ప్రకాశ్, మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ నరేశ్ కుమార్, సీసీసీ నస్పూర్ ఎస్సై సుగుణాకర్, షీటీఎం ఎస్సై హైమ, మంచిర్యాల ఎస్సై వినత, భరోసా సిబ్బంది విజయ, నవ్యకృష్ణ, ప్రమీల, పుష్పలత, ప్రియాంక, ప్రమీల, రజిత పాల్గొన్నారు.

## 'హామీలు అమలు చేయడంలో విఫలం'

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
సెకండ్ ఏఎన్ఎంలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం డీఎంహెచ్ఐ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ అంజుమ్కు సమ్మె నోటీసు అందించారు. ఆయన మాట్లాడుతూ గతేడాది సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని సమ్మె చేస్తున్న సమయంలో సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లో సెకండ్ ఏఎన్ఎం పోస్టులు పెంచాలని, వందశాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ నెల 17 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు దివాకర్, సెకండ్ ఏఎన్ఎం జిల్లా జాయింట్ సెక్రెటరీ ప్రమీల, సిబ్బంది వనిత, పద్మ, జ్యోతి, సత్యవాణి, రాజేశ్వరీ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.





## 11న కళాకారుల సమ్మేళనం

**నిర్మల్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో ఈనెల 11న తెలంగాణ సాంస్కృతి కకళా సంస్థ ఆధ్వర్యంలో కళాకారుల సమ్మేళ నం నిర్వహించనున్నట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు పాట రాజశ్రీ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో సమ్మేళనం ఆ హ్వానపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. 12వ వార్షికోత్సవం సందర్భంగా కళాకారులకు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి మంత్రి సీతక్కను ఆ హ్వానించినట్లు చెప్పారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కళాకారులంతా పాల్గొనాలని కోరారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాట మహేశ్, జిల్లా అధ్యక్షుడు అష్టదిగంబర్, రవి, సతీశ్, సురాజ్, పురుషోత్తం, అజయ్ పాల్గొన్నారు.

## యాత్రతో ఆవిష్కరణలపై ఆసక్తి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ప్రారంభమైన కలాం బస్సు యాత్ర ద్వారా పాఠశాలల విద్యార్థుల్లో ఆవిష్కరణలు, శాస్త్రోత్రయతపై ఆసక్తి పెరుగుతుందని జిల్లా విద్యాధికారి గమానియల్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులకు గురువారం సైన్స్, సాంకేతికత, ఇతర అంశాల గురించి వివరించారు. ఎడోడ్వాజ వ్యవస్థాపకుడు మధులాష్ బాబు మాట్లాడుతూ ఈ బస్సు యాత్ర ద్వారా విద్యార్థులు, యువతకు సాంకేతికతపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నటరాజ్, జిల్లా సైన్స్ అధికారి మధుకర్, అధికారులు అబిదాలీ, దేవాది, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## వినూత్న ప్రయోగాలతో బోధన

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు వినూత్న ప్రయోగాలతో బోధిస్తే సులువుగా అర్థమవుతుందని ఉపాధ్యాయుడు సతీశ్ అన్నారు. గురువారం జైనథ్ మండలంలోని కెనాల్ మేడిగూడ ప్రాథమిక పాఠశాలలో వర్డ్‌బ్యాంక్‌ను ప్రారంభించి విద్యార్థులకు అకౌంట్స్ బుక్స్ అందజేశారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలనే ఉద్దేశంతో వర్డ్‌బ్యాంక్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతిరోజు వారు నేర్చుకున్న వర్డ్స్ వాటి స్పెల్లింగ్‌తో సహా చెప్పి వారి అకౌంట్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి 50 వరకు విద్యార్థులకు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.



# సోనాల మండలంలో నూతన కార్యాలయాలు ప్రారంభం





**బోథ్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
నూతనంగా ఏర్పాటైన సోనాల మండలంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను గురువారం సాయంత్రం కలెక్టర్ రాజర్షి షా, జాయింట్ కలెక్టర్ శ్యామలా దేవితో కలిసి కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద రిబ్బన్ కట్ చేసి కార్యాలయాలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ను ప్రారంభించి నూతన ఎమ్మార్వో మల్లేష్ కు బాధ్యతలు అప్పగించారు. తదనంతరం ఎంపీడీవో కార్యాలయం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన మండలం ఏర్పాటు చేయడంతో పాటు కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ జితేందర్ రెడ్డి, ఆర్డీవో వినోద్, ట్రైని కలెక్టర్ అభిజ్ఞాన్, సబ్ కలెక్టర్ యువరాజ్, మరియు బోథ్ తహసీల్దార్ సుభాష్ చంద్ర, ఎంపీడీవో రమేష్, నూతన సోనాల తహసీల్దార్ మల్లేష్, ఎంపీడీవో రాజేశ్వర్, సీఐ వెంకటేశ్వరరావు, ఎఐ ప్రవీణ్ కుమార్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వసతిగృహాల్లో చదివే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**నిర్మల్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ వసతిగృహాల్లో చదివే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం రాత్రి సారంగాపూర్ మండలంలోని జామ్ పిఎం శ్రీ బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు రాత్రి వేళల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున నిర్దిష్ట ప్రణాళికను సిద్ధం చేసుకుని, ప్రణాళిక ప్రకారం చదవాలని సూచించారు. జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకోవాలన్నారు. వివిధ సబ్జెక్టుల్లో విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. పిల్లలతో ముచ్చటిస్తూ వారి బాగోగులను వాకబు చేశారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, పరిసరాల పరిశుభ్రతకై ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. రోజూ వారి జీవన విధానంలో సరైన సమయ పాలనను పాటించాలన్నారు. జీవితంలో విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. వంట గదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. నాణ్యమైన వస్తువులు, కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్ లు, విద్యార్థుల వసతి గదులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో డీఈఓ పి.రామారావు, తహసీల్దార్ శ్రీదేవి, ఎంఈవో మధుసూదన్, ఎంపీఓ అజీజ్ ఖాన్ , ప్రధానోపాధ్యాయులు సంగీత, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టర్ అభిలాష అభినవ్ - జామ్ వసతిగృహంలో బస - విద్యార్థులతో భోజనం**




# 20మంది మిల్లర్లపై కేసులు !

**మంచిర్యాల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
సీఎంఆర్(కస్టం మిల్లింగ్ రైస్) సకాలంలో ఇవ్వని రైసిమిల్లర్లపై జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. జిల్లాలో కొందరు మిల్లర్లు ఆయా సీజన్లలో సర్కారు నుంచి ధాన్యం తీసుకోవడమే గానీ, గడువులోపు బియ్యం అప్పగించకపోవడంతో చివరగా కఠిన చర్యలు చేపడుతున్నారు. సకాలంలో ఇవ్వని మిల్లర్ల బకాయిలు, జరిమానాలు, తదితరలు కలుపుకొని జిల్లా వ్యాప్తంగా మొత్తం రూ. 133.78కోట్లు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది.

ఈ మొత్తంలో మిల్లర్లు అత్యధికంగా రూ.19కోట్ల నుంచి మొదలు కనీసం రూ.3కోట్ల దాక బకాయిదారులు ఉన్నారు. దీంతో ఆయా బకాయిలు ఉన్న వారందరిపైనా మొదట ఆర్ఆర్ యాక్టు(రెవెన్యూ రికవరీ చట్టం) ప్రకారం కేసులు నమోదు చేస్తున్నారు. అ యినప్పటికీ స్పందించని వారిపై పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసులు పెడుతున్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 20మంది మిల్లర్లపై కేసులు నమోదయ్యాయి. గతేడాది మేలో మొదటగా ఓ మిల్లుపై క్రిమినల్ కేసు నమోదు చేయగా, ఇప్పటివరకు మొత్తం 14మంది మిల్లర్లపై ఆర్ఆర్ యాక్టుతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. మరో నలుగురిపై ఆర్ఆర్ యాక్టు, మరో ఇద్దరిపై క్రిమినల్ కేసులు పెట్టారు. ఈ కేసుల నుంచి తప్పించుకునేందుకు కొందరు మిల్లర్లు ఇప్పటికే శతావిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. బకాయిలు రాబట్టేందుకు ఆర్ఆర్ చట్టం ప్రకారం కేసులు ఎదుర్కొంటున్నవారి ఆస్తుల గుర్తింపు జరుగుతోంది. ఈ క్రమంలో చట్ట ప్రకారం సర్కారుకు బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లుగా అధికారులు చెబుతున్నారు.

# ప్రియాంక గాంధీని కలిసిన ఎంపీ

**మంచిర్యాల, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీతో ఎంపీ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులపై, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సమస్యలు, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు కార్యచరణపై చర్చ జరిపారు. తన పార్లమెంట్ పరిధిలో ప్రాజెక్టులు యువతకు ఉపాధి, విద్య, వైద్యం అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక నిధుల కేటాయింపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణకు అన్యాయం జరగకుండా, సరైన నిధులు రావడానికి కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని హామీ ఇచ్చారు.



# తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా మున్సిపాలిటీలో వేసవిలో తాగునీటి సమస్య లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో నీటి సమస్యపై సమీక్షించారు. పట్టణ పరిధిలోని వార్డులలో తాగునీటిని నిరంతరాయంగా ప్రతి ఇంటికి అందించేలా చూడాలన్నారు. ఈ దిశగా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ జ్యోత్స్న, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుతో కలిసి నీటి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. పారిశుద్ధ్యం, తాగునీరు, అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్వహణ ఇతరత్రా పనులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. వార్డులలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజూ తడి చెత్త, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్సులు 100 శాతం వసూలు చేయాలన్నారు. అంతకు ముందు కన్నాల శివారులో అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు.

# నాగోబా జాతర హుండీ ఆదాయం రూ.21.08లక్షలు



**ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీల ఆరాధ్య దైవం, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ నాగోబా జాతర హుండీ లెక్కింపును గురువారం మండలంలోని కేస్లాపూర్ గ్రామంలోని నాగోబా ఆలయ ప్రాంగణంలో మెస్రం వంశీయులు, ఆలయ కమిటీ, రెవెన్యూ, దేవాదాయ, ఐటీడీఏ, పోలీస్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం ఆదాయం రూ.21 లక్షల 8 వేల 511 వచ్చిందని దేవాదాయ శాఖ ఈఓ రాజమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెస్రం వంశీయుల పీఠాధిపతి వెంకట్‌రావ్‌పటేల్, దేవాదాయశాఖ సీఎఫ్ఓ రవికుమార్, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్‌రావు, మాజీ సర్పంచ్ మెస్రం నాగ్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# బెలరోడాలో నగదు పట్టివేత

**ముథోల్, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని బెలరోడా సరిహద్దులో గురువారం పోలీస్ చెక్‌పోస్టు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో రూ.1.30 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని భోకర్ నుంచి భోసి గ్రామానికి వెళ్తున్న ఓ వాహనాన్ని తనిఖీ చేసి నగదు స్వాధీనం చేసునకున్నామన్నారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నామన్నారు.

# డయాగ్నోస్టిక్ సెంటర్ సీజ్

**ఇచ్చోడ, ఫిబ్రవరి 6 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో అనుమతి లేని డయాగ్నోస్టిక్ సెంటర్ను జిల్లా మాస్ మీడియా అధికారి రవిశంకర్ గురువారం సాయంత్రం సీజ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా, అర్హత లేని వారు డయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వహిస్తున్నందున సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి అనుమతులు లేని డయాగ్నోస్టిక్ సెంటర్లను సీజ్ చేస్తామని పేర్కొన్నారు.